కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : బుధవారం, 29 మే 2024

సంపుటి: 14, సంచిక: 54, పేజీలు 7, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

ప్రజాభవన్‌ను పేల్చేస్తాం

ఆకతాయిల బెదరింపు కాల్‌గా గుర్తింపు

02

జూన్ 2న... కేజ్రీవాల్ మళ్లీ జైలుకు

బెయిల్ పొడిగింపు అభ్యర్థనను తిరస్కరించిన సుప్రీం

న్యూఢిల్లీ,మే 28(నిఘా న్యూస్): ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కు సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. తనకు మరో వారం మిగతా2లో..

అదానీ అంబానీల కోసమే... మోడీని పంపిన పరమాత్మ

నిజంగా పరమాత్మ పంపితే పేదలకు సాయం చేసేవారు

కేవలం పరమాత్మతోనే ఆయనకు బంధం

ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఎద్దేవా

లక్నో మే 28(నిఘా న్యూస్): దేశ ప్రజలకు సేవ చేసేందుకు ఆ పరమాత్మే తనను పంపారని ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. మంగళవారం ఉత్తరప్రదేశ్‌లోని డియోరియాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ 'మనలో ప్రతి ఒక్కరూ జీవసంబంధమైన వారు. కానీ నరేంద్ర మోడీ జీవ సంబంధమైన వారు కాదు. సేవ చేయడానికి ఆయనను పరమాత్మ పంపారు. అయితే రైతులు, కార్మికులకు సేవ చేసేందుకు పరమాత్మ ప్రధాని నరేంద్ర మోడీని పంపలేదు. కానీ అంబానీ, అదానీలకు సాయం చేయడానికే పరమాత్మ మిగతా2లో..

విమర్శలకు చోటివ్వని... పారదర్శక పాలన

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో నిపుణులు చెప్పింది మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామన్నారు

ఫోన్ టాపింగ్ కేసులో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ

తెలంగాణలో విద్యుత్ సమస్య లేదు

తెలంగాణ గీతంపై నిర్ణయాన్ని అందెశ్రీకి వదిలేసాము

మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్

ఫోన్ టాపింగ్‌పై సిబిఐ విచారణ కోరని బిఆర్ఎస్

కాళేశ్వరం మేడిగడ్డ సుందిళ్లపైనే జ్యూడిషియల్ విచారణ

కెసిఆర్ అసెంబ్లీకి వస్తే అన్ని సమస్యలపై సమగ్ర చర్చ : మేడిగడ్డ వెన్నుముక విరిగిందని నేనే ముందు చెప్పాను

న్యూఢిల్లీ మే 28(నిఘా న్యూస్): తెలంగాణలో విద్యుత్ సమస్య లేదన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. విద్యుత్ వినియోగం పెరగడంతో సరఫరాలో కొన్నిచోట్ల అవాంతరాలు ఏర్పడు తోందన్నారు. పనిలోపనిగా తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై రోజుకో విషయం వెలుగులోకి వస్తోంది. ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, అక్కడి మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా కీలక విషయాలను వెల్లడించారు. చీటికి మాటికీ సీబీఐ విచారణ కోరే కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులు, ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని అన్నారు. ఎందుకు సీబీఐ విచారణ కోరలేదన్నారు. ఈ వ్యవహారంలో పోలీసులకు కావాల్సినంత స్వేచ్ఛ ఇచ్చామన్నారు. మా ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయలేదని, ఆ అవసరంలేదని మాకు లేదన్నారు. ట్యాపింగ్ లాంటి వెదవ పనులు తాము చేయమని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో చర్చించాల్సిన ప్రజా సమస్యలు చాలా ఉన్నాయని, ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అవన్నీ చర్చిస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమర్శలు, ఆరోపణలతో అధికారుల బదిలీలు జరిగాయన్నారు. తెలంగాణలో అలాంటి ఆరోపణలకు ఏమాత్రం తావులేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో నిపుణులు చెప్పింది మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామన్నారు. దాని ఆధారంగానే ముందుకు వెళ్తామన్నారు. అత్యంత పారదర్శకంగా తమ పాలన సాగుతోందన్న సీఎం రేవంత్, ఈ మిగతా2లో..

ఆదిలాబాద్‌లో... రైతన్నలపై లాఠీచార్జి

రాజకీయాలు పక్కన పెట్టి రైతులను ఆదుకోండి

ఆదిలాబాద్ మే 28(నిఘా న్యూస్) ఆదిలాబాద్‌లో రైతన్నలపైన లాఠీచార్జిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. రైతన్నలపైన దాడి చేసిన ప్రభుత్వం మిగతా2లో..

సూర్యుడు సుర్రు అంటున్నాడు

దేశ రాజధాని ఢిల్లీలో 48 డిగ్రీల ఉష్ణోగ్రత

న్యూఢిల్లీ మే 28(నిఘా న్యూస్): దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఎండలు తారెత్తిస్తున్నాయి. ఉదయం నుంచే భానుడు భగభగ మండిపోతున్నాడు. ఇంట్లో నుంచి బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఒకవైపు వేడి ఇంకోవైపు మిగతా2లో..

తెలంగాణ వేడుకలకు సోనియా

తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆవిష్కరించనున్న సోనియా

సోనియాతో సీఎం రేవంత్ భేటీ

న్యూఢిల్లీ మే 28(నిఘా న్యూస్): కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. సోనియాతో సమావేశం ముగిసిన వెంటనే ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ మిగతా2లో..

ఎన్టీఆర్ ఘాట్ వద్ద... కుటుంబ సభ్యుల నివాళి

బాకృష్ణ, పురందేశ్వరి జూనియర్ ఎన్టీఆర్ తదితరుల హాజరు

02

కోర్టు తీర్పులను లెక్కచేయని తృణమూల్

తీర్పులను అమలు చేసేది లేదని బెదిరింపులు

బెంగాల్ ప్రచారంలో ప్రధాని మోడీ

కోల్‌కతా మే 28 (నిఘా న్యూస్): తృణమూల్‌కు న్యాయస్థానాలంటే లెక్కలేదని, కోర్టు తీర్పులను ఖాతరు చేయడం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. పశ్చిమబెంగాల్ లోని జాదవ్‌పూర్, బారాసత్‌లో మంగళవారం సుడిగాలి ప్రచారంలో తృణమూల్ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. కోర్టుల తీర్పులను అమలు చేసేది లేదని టీఎంసీ చెబుతుండటంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమకు మిగతా2లో..

డేరా బాబా నిర్దోషి అంట..!

రంజిత్ సింగ్ హత్యకేసులో ఊరట

డేరా బాబాను నిర్దోషిగా తేల్చిన కోర్టు

హర్యానా మే 28(నిఘా న్యూస్): డేరా సచ్చా సౌదా చీఫ్, ప్రముఖ వివాదాస్పద మత గురువు గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ అలియాస్ డేరా బాబాకు రంజిత్ సింగ్ హత్యకేసులో భారీ ఊరట లభించింది. ఈ హత్యకేసులో ఆయన్ను పంజాబ్, హర్యానా హైకోర్టు నిర్దోషిగా తేల్చింది. డేరా బాబాతో పాటు మరో నలుగురిని కూడా ఈ కేసులో నిర్దోషులుగా మిగతా2లో..

మానవ రవాణాపై దృష్టి సారించాలి

సీఎస్ జవహర్ రెడ్డికి చంద్రబాబు లేఖ

అమరావతి మే 28(నిఘా న్యూస్): రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి టీడీపీ అధినేత చంద్రబాబు లేఖ రాశారు. రాష్ట్రంలో మానవ అక్రమ రవాణాపై దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువకులను రాష్ట్రానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేయాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రానికి చెందిన వందలాది మంది యువకులు కాంబోడియాలో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారని లేఖలో ప్రస్తావించారు. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నకిలీ ఏజన్సీలు యువతను మోసం చేశాయని మిగతా2లో..

అమెరికాలో 22 మంది మృతి

తుఫాను విధ్వంసంతో అంధకారంలో ఐదు లక్షల మంది

వందలాది భవనాలు ధ్వంసం

టెక్సాస్ మే 28(నిఘా న్యూస్): అమెరికాలోని టెక్సాస్, ఓక్లహామా, ఆర్కన్సాస్‌లను భారీ తుఫాన్ కుదిపేస్తుంది. నాలుగు రాష్ట్రాల్లో తుఫాను కారణంగా 22 మంది మరణించడంతో పాటు వందలాది భవనాలు ధ్వంసమయ్యాయి. అర్కాన్సాస్‌లో ఎనిమిది మంది, టెక్సాస్‌లో ఏడుగురు, కెంటుకీలో నలుగురు, ఓక్లెమాలో ఇద్దరు మరణించారని మిగతా2లో..

కెసిఆర్ దర్శకత్వంలోనే లిక్కర్ స్కాం

ఢిల్లీలోని కేసీఆర్ అధికారిక నివాసంలోనే కవిత దందా

ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో సంచలనం : కోర్టుకు తెలియచేసిన ఇడి

న్యూఢిల్లీ మే 28(నిఘా న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో సంచ లనం నమోదు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ స్కాం మొత్తం కేసీఆర్‌కు తెలిసే జరిగిందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అధికారులు కోర్టుకు చెప్పడం సంచలనంగా మారింది. ఢిల్లీలోని కేసీఆర్ అధికారిక నివాసంలో కవిత తన టీం సభ్యులను కేసీఆర్‌కు పరిచయం చేశారని, ఈ సందర్భంగా లిక్కర్ వ్యాపారం మిగతా2లో..

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు

మూడు రోజుల వేడుకలకు కెసిఆర్ ఆదేశాలు

హైదరాబాద్ మే 28(నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ ఆదేశాలతో మూడు రోజులు వివిధ కార్యక్రమాలు చేపడతారు. జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడురోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఈ వేడుకలను మిగతా2లో..

జూన్ 2న... కేజ్రీవాల్ మళ్లీ జైలుకు

(మొదటిపేజీ తరువాయి)

రోజులపాటు మధ్యంతర బెయిల్ గడువు పొడిగించాలని కేజీవ్రాల్ పెట్టుకొన్నఅత్యవసర పిటిషన్‌ను సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ తోసిపుచ్చింది. జస్టిస్ జేకే మహేశ్వరి, కేవీ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం. కేజీవ్రాల్ పిటిషన్‌ను పరిశీలించి ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ పిటిషన్‌పై తదుపరి ఆదేశాల కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్‌కు పంపుతున్నట్లు వెకేషన్ బెంచ్ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. మద్యం కుంభకోణం కేసులో మని లాండరింగ్ వ్యవహారంలో సీఎం కేజీవ్రాల్‌ను ఈ ఏడాది మే 21వ తేదీన ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం ఆయన తీహాడ్ జైలుకు తరలించింది. అయితే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తన పార్టీ తరపున ప్రచారం నిర్వహించు కోవాలంటూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలో మే 10వ తేదీ కేజీవ్రాల్‌కు కండిషన్లతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఆ క్రమంలో జూన్ 2వ తేదీన మళ్లీ లొంగిపోవాలని కేజీవ్రాల్‌కు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే తనకు అనారోగ్య సమస్యలు ఉన్నాయని.. దీంతో తనకు మరో వారం రోజుల బెయిల్ పొడిగించాలంటూ కేజీవ్రాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జస్టిస్ జేకే మహేశ్వరి, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన వెకేషన్ బెంచ్ పై విధంగా స్పందించింది.

ఆదాన్ని అంబానీల కోసమే... మోడీని పంపిన పరమాత్మ

(మొదటిపేజీ తరువాయి)

ఆయనను పంపారు' అని ఆయన ఎద్దేవా చేశారు. నిజంగా పరమాత్మ మోడీని పంపి ఉంటే ఆయన పేదలు, రైతులకు సాయపడేవారని రాహుల్ చెప్పారు. బడా పారిశ్రామికవేత్తలు, సంపన్నుల సేవలో మోడీ తరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి ప్రజా సమస్యల్ని కాషాయనేతలు విస్మరిస్తున్నారని రాహుల్ ఆరోపించారు.

ప్రజాభవన్‌ను పేల్చేస్తాం

హైదరాబాద్ మే 28(నిఘా న్యూస్): హైదరాబాద్ బేగంపేటలోని ప్రజాభవన్‌కు బాంబు బెదిరింపు కాల్ కలకలం రేపింది. కాసేపట్లో ప్రజా భవన్ పేలిపోతుందంటూ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు మంగళవారం ఓ దుండగుడు ఫోన్ చేసి బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. ప్రజాభవన్‌లో ఎక్కడా బాంబు దొరకక పోవడంతో అది ఫేక్ కాల్‌గా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఫోన్ చేసిన వ్యక్తిని పట్టుకునేందుకు గాలింపు చేపట్టారు. చివరికి ఆ కాల్ ఆకతాయిల పనిగా గుర్తించారు. ఫేక్ ఫోన్ కాల్‌పై మంత్రి సీతక్క స్పందించారు. తాము ప్రజలకు స్వేచ్ఛగా ప్రజాభవన్‌లోకి వచ్చే అవకాశం ఇస్తే ఇలాంటివి జరుగుతున్నాయన్నారు. ఎవరైనా రావొచ్చని తాము ప్రజాభవన్ గేట్లు ఓపెన్ చేసి పెడుతున్నామని అన్నారు. కొందరు కావాలనే ఇలాంటి కాల్స్ చేసినట్లు వెల్లడించారు. ప్రజలు తాము కష్టాలను చెప్పుకునేందుకు ప్రజాభవన్‌లోకి అందర్నీ అనుమతిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం చెకింగ్ జరుగుతోందని వాస్తవాలు తెలుస్తాయని సీతక్క వ్యాఖ్యానించారు.

తెలంగాణ వేడుకలకు సోనియా

(మొదటిపేజీ తరువాయి)

వేడుకలకు రావాల్సిందిగా సోనియా గాంధీని కోరినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన నాయకురాలిగా సోనియా గాంధీని అవతరణ దినోత్సవ వేడుకలకు ఆహ్వానించినట్లు తెలిపారు. రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు జూన్ 2న సోనియా విచ్చేస్తారని, ఆమె పర్యటన కోసం కాంగ్రెస్ శ్రేణులంతా ఉత్సాహంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. తమ ఆహ్వానాన్ని మన్నించి రాష్ట్రానికి వచ్చేందుకు ఒప్పుకున్న సోనియాగాంధీకి కాంగ్రెస్ నేతలు, తెలంగాణ ప్రజలందరి తరఫున కతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లోనే సోనియాగాంధీ చేతుల మీదుగా రాష్ట్ర గీతం జయ జయహేను ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములైన ఉద్యమకారులందరినీ ఈ వేడుకలకు అధికారికంగా ఆహ్వానిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ వేడుకల్లో ఉద్యమకారులందరికీ సమాన గౌరవం దక్కుతుందని, ప్రజా తెలంగాణలో జరుగుతున్న మొట్టమొదటి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలని తెలిపారు.

మానవ రవాణాపై దృష్టి సారించాలి

(మొదటిపేజీ తరువాయి)

ధ్వజమెత్తారు. ఈ వ్యవహారం ఎన్ఐఏ విచారణలో బయటపడిందని.బాధిత యువతను రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం శోచనీయమని రాసుకొచ్చారు. కాంబోడియా లావోస్, ఇతర ప్రాంతాల నుంచి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ బాధిత యువత గమ్య స్థానాలకు చేరుకుంటోందని.. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి వీలైనంత త్వరగా బాధితులను తిరిగి రాష్ట్రానికి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేయాలని కోరారు.కాగా కంబోడియాలో చిక్కుకున్న విశాఖ వాసులకు విముక్తి కల్పించేందుకు చేపట్టిన ఆపరేషన్ కంబోడియా కొనసాగుతోంది. మొదటి రోజు 25 మందికి విశాఖ పోలీసులు విముక్తి కలిగించారు. కంబోడియాలో విశాఖకు చెందిన మొత్తం 58 మంది యువకులు చిక్కుకున్నారు. దశల వారీగా మిగతా వారిని స్వదేశానికి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని విశాఖ పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యనార్ వెల్లడించారు. ఏడాదిలో ఒక్క విశాఖపట్నం నుంచే సుమారు రూ.120 కోట్ల దోపిడి జరిగింది. ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 150 మంది వరకు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఆపరేషన్ కంబోడియా కోసం 20 మంది పోలీసులతో సిట్ ఏర్పాటు చేశారు. హ్యూమన్ ట్రాఫికింగ్ మూలాలను స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం బందాలు వెలికి తీస్తున్నాయి. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీంకు జాయింట్ సీపీ ఫకిరప్ప నాయకత్వం వహిస్తున్నారు. విదేశాల్లో ఉద్యోగాలకు పంపించే 70 ఏజెన్సీలపై విశాఖ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.

ఎన్టీఆర్ ఘాట్ వద్ద... కుటుంబ సభ్యుల నివాళి

హైదరాబాద్ మే 28(నిఘా న్యూస్): దివంగత నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు, టీడీపీ నేతలు నివాళులర్పించారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, ఆయా పార్టీల నాయకులు ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి పుష్పాంజలి ఘటించారు. నందమూరి బాలకృష్ణ, పురందేశ్వరి, జూనియర్ ఎన్టీఆర్, సహా ఇతర కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ వేసి నమస్సులర్పించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. తెలుగువారి ఘనకీర్తి.. తెలుగువారికి స్ఫూర్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, నందమూరి రామకృష్ణ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళు లర్పించారు. ప్రపంచ వ్యాప్తంగా అన్న అని పిలిపించుకున్న ఏకైక నేత ఎన్టీఆర్ అని రామకృష్ణ పేర్కొన్నారు. దాతల సాయంతో తిరుమలలో నిత్య అన్నదానానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు. సంక్షేమ పథకాలతో పేదల జీవితాలను మార్చిన నేత ఎన్టీఆర్ అని కీర్తించారు. రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన నేత ఎన్టీఆర్ అని దుగ్గుబాటు పురందేశ్వరి అన్నారు. ఎన్టీఆర్‌తోనే తెలుగువారి సత్తా ప్రపంచానికి తెలిసిందన్నారు. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్ అని ఎన్టీఆర్ అంటే సినీ, రాజకీయ రంగంలో ప్రభంజనం అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు వెళతామన్నారు. ఆయా రాజకీయ పార్టీలకు చెందిన నేతలు కూడా ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకుని నివాళులర్పించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద రఘురామకృష్ణం రాజు నివాళులర్పించారు. చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ విజయం సాధించబోతోందన్నారు. ఏడు రోజుల్లో ఏపీలో టీడీపీ అధికారం చేపట్టబోతోందన్నారు. తనకు ఊహ తెలిసినప్పటి నుంచి తాను ఎన్టీఆర్ అభిమానిని అని అన్నారు. 1991లో ఎన్టీఆర్‌ను కలసిన సందర్భం తన జీవితంలో మధురమైన క్షణాలు అని రఘురామ పేర్కొన్నారు. ఎన్టీఆర్ మాదిరి మానవత్వం ఉన్న నేతలు శతాబ్దంలోనే లేరన్నారు. రాజకీయాల్లో ఎన్టీఆర్‌ది అతిపెద్ద స్థాయి అని ఎన్టీఆర్‌కు కేంద్రం భారతరత్న ఇచ్చి గౌరవిస్తోందన్న నమ్మకం తనకుందన్నారు. అంబేద్కర్, పూలే మాదిరి,ఎన్టీఆర్ జయంతిని కూడా రెండు రాష్ట్రప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని రఘురామ డిమాండ్ చేశారు. టీడీపీ నేత కంభంపాటి రామ్మోహనరావు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించారు.

విమర్శలకు చోటివ్వని... పారదర్శక పాలన

(మొదటిపేజీ తరువాయి)

విషయంలో ప్రత్యర్థి పార్టీలు విమర్శించే అవకాశం లేదన్నారు. తెలంగాణ గేయానికి సంబంధించిన పనులను వేరేవాళ్లకు అప్పగించడంపై వస్తున్న విమర్శలపైనా మాట్లాడారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణ గేయానికి సంబంధించిన పనులను అందెశ్రీ అప్పగించామన్నా రు. ఎవర్ని తీసుకుంటారనేది ఆయన ఇష్టమన్నారు. తెలంగాణ అధికారిక చిహ్నం రూపకల్పన రుద్ర రాజేశంకి ఇచ్చామన్నారు. తెలంగాణ అంటే రాచరికానికి వ్యతిరేకమని, త్యాగాలు పోరాటాలు గుర్తుకు వస్తాయన్నారు. అవి గుర్తుకు వచ్చేలా చిహ్నం, గేయం రూపొందిస్తున్నామని తెలియజేశారు. మిగతా విషయాల్లో తాను జోక్యం చేసుకోనన్నారు సీఎం. మేడిగడ్డ ప్రాజెక్టు వెన్నెముక ఇరిగిందని తాను ముందే చెప్పానని తెలిపారు. గత ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి విడిచారు, సముద్రంలో పోసిన నీళ్లకు కరెంట్ బిల్లు కట్టామని చెప్పారు. మరోవైపు రాష్ట్రంలో తన పాలన అత్యంత పారదర్శకంగా సాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రత్యర్థి పార్టీలు విమర్శించే అవకాశం కూడా ఇవ్వడంలేదని చెప్పారు. తెలంగాణ అంటేనే రాచరికానికి వ్యతిరేకమని త్యాగాలు, పోరటాలు గుర్తొస్తాయన్నారు. అవే గుర్తుకు వచ్చేలా చిహ్నం, గేయం రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ గేయానికి సంగీతం సమకూర్చడం సహా మొత్తం వ్యవహారాన్ని అందెశ్రీకే అప్పగించామన్నారు. కీరవాణి వ్యవహారంతో తనకు సంబంధం లేదని ఎవరితో సంగీతం చేయించుకోవలనేది అందే శ్రీ నిర్ణయనికే వదిలేశామని చెప్పారు. రాజముద్ర రూపకల్పనకు బాధ్యత ఇచ్చింది ఫైన్ ఆర్ట్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆయన తెలంగాణ నిజామాబాద్ బిడ్డ అని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో అంత హింస జరిగిన తెలంగాణలో ఒక్క ఘటన కూడా చోటు చేసుకోలేదు.. రాజకీయ ప్రత్యర్థులు సైతం విమర్శించడానికి వీలు లేకుండా పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ పూర్తి చేశాం.. అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఎన్నో వేడుకలు జరిగాయని.. ఎక్కడ హింసకు తావు లేకుండా శాంతి భద్రతలు చూసుకున్నాం అంటూ పేర్కొన్నారు. రాష్ట్ర చిహ్నంలో రాచరికపు పోకడలు ఉండకూడదన్నదే తమ విధానమన్నారు. తెలంగాణ అంటేనే రాచరికానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలు గుర్తొస్తాయ్ అందుకే రాష్ట్ర కొత్త చిహ్నాన్ని రూపొందిస్తున్నామన్నారు. కొత్త చిహ్నం పనిని ఫైన్ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌కు, కళాకారులకు అప్పగించామన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతానికి స్వరకల్పన చేసే పనిని అందెశ్రీకి అప్పగించామని.. ఎవరితో సంగీతం చేయించుకుంటారో తమకు సంబంధం లేదన్నారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోనియా గాంధీకి ఆహ్వానం అందిస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై సాంకేతిక నిపుణుల సూచనల మేరకు ముందుకెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జ్యూడీషియల్ విచారణ మూడు బ్యారేజీలకే పరిమితమని.. కాళేశ్వరం, మేడిగడ్డ, సుందిళ్లపై న్యాయ విచారణ జరుగుతోందన్నారు. నివేదిక తర్వాత తదుపరి నిర్ణయం ఉంటుందన్నారు.

కెసిఆర్ దర్శకత్వంలోనే లిక్కర్ స్కాం

(మొదటిపేజీ తరువాయి)

గురించి వారి వద్ద నుంచి కేసీఆర్ అడిగి తెలుసుకున్నారని ఈడీ తెలిపింది. కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో వాదనల సందర్భంగా ఈడీ కేసీఆర్ ప్రస్తావనను తీసుకు వచ్చింది. ఢిల్లీ అధికారిక నివాసంలోనే లిక్కర్ స్కాం భాగస్వాములను కేసీఆర్‌కు పరిచయం చేసిన కవిత.ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో కీలక నిందితుడుగా ఉన్న గోపీ కుమరన్.. ఈ స్కాంలో కేసీఆర్ పాత్రపై స్పష్టంగా రికార్డు చేశారని ఈడీ తెలిపింది. కేసీఆర్ అధికారిక నివాసంలో జరిగిన భేటీలో మద్యం వ్యాపారం లో వివరాలతో పాటు లంచంగా ఇచ్చిన డబ్బులు.. ఇతర వివరాల గురించి మాట్లాడు కున్నారని ఈడీ స్పష్టం చేసింది. ఈడీ వాదన లు ఇప్పుడు తెలంగాణ రాజకీయాలలోనూ సంచలనంగా మారనున్నాయి. ఢిల్లీ లిక్కర్ స్కాం వెలుగులోకి వచ్చినప్పటి నుండి ఎప్పుడూ కేసీఆర్ అనే పేరు ప్రస్తావన రాలేదు. ఈ వ్యవహారం అంతా కేసీఆర్‌కు తెలియదనే అనుకున్నారు. కేసు బయటకు వచ్చిన తర్వాత ఓ సందర్భంలో కవితపై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారని విరీడియాలో ప్రచారం జరిగింది. అయితే ఈ కేసు విషయంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా కవితకు అండగా నిలిచింది. న్యాయపరమైన సాయం అందిం చింది. మొదట్లో ఈడీ విచారణకు పిలిచినప్పు డు అరెస్ట్ చేయకుండా న్యాయపరమైన అన్ని అవకాశాలను ఊపయోగించుకున్నారు. అన్నీ కేసీఆర్ కనుసన్నల్లోనే జరిగినప్పటికీ ఎప్పుడూ ఆయన పేరు తెర ముందుకు రాలేదు. అనూహ్యంగా ఈడీ, ఈ స్కాం గురించి మొత్తం ముందే కేసీఆర్‌కు తెలుసని వాదించడం అనూహ్యంగా మారింది. గోపికుమరన్ అనే నిందితుడు ఎప్పుడో తన వాంగ్మూలంలో స్పష్టంగా రికార్డు చేసి ఉంటే ఇప్పటి వరకూ ఏ దశలోనూ ఆ విషయాన్ని కోర్టులకు చెప్పడం లేదా, మరో విధంగా బయటకు తెలిసేలా చేయకపోవడం రాజకీయ వర్గాలను ఆశ్చర్య పరుస్తోంది. ఈడీ ఆషామాషీగా కేసీఆర్ ప్రస్తావన తీసుకు వచ్చి ఉండదని ఖచ్చితంగా ఆయనను ప్రశ్నించే అవకాశాలు ఉన్నాయని అందుకే కోర్టు ముందు పెట్టారన్న అభిప్రాయా లు వినిపిస్తున్నాయి. మార్చి పదిహేనో తేదీన ఈడీ అధికారులు కవితను అరెస్టు చేశారు. అప్పట్నుంచి జైల్లోనే ఉన్నారు. బెయిల్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా కేసీఆర్ పేరు బయటకు రావడంతో బీఆర్ఎస్‌లోనూ గందరగోళం ఏర్పడే పరిస్థితి కనిపిస్తోంది.

సూర్యుడు సుర్రు అంటున్నాడు

(మొదటిపేజీ తరువాయి)

ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. ఇక పిల్లలు, వడ్డులు ఎండివేడిమికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పలు రాష్ట్రాల్లో భారీ స్థాయిల్లో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 48 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో రాజధానిలో ప్రజలు హడలెత్తి పోతున్నారు. తాజా ఉష్ణోగ్రతల నేపథ్యంలో 7 రాష్ట్రాలకు కేంద్ర వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాజస్థాన్, పంజాబ్, హర్యానా, చండీఘర్, ఢిల్లీ, వెస్ట్ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో వచ్చే ఐదు రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసింది. విదర్భ, ఈస్ట్ ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బీహార్ జార□ండ్, ఒడిశా రాష్ట్రాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని స్పష్టం చేసింది.విదర్భలో రాబోయే 5 రోజులు పొడి వాతావరణం ఉంటుందని, మరి కొన్ని నగరాలు 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. విదర్భలో 47.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నాగ్‌పూర్‌లో 45.6 డిగ్రీల సెల్సియస్‌ను తాకింది. గత పదేళ్లలో ఈ స్థాయిలో ఉష్ణోగ్రత నమోదు కావడం ఇదే. అకోలా అమరావతి యావత్మాల్‌లో ఉష్ణోగ్రతలు దాదాపు 45 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా సాధారణ రుతు పవనాలు ముందే వస్తున్నాయి. దీని వల్ల ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖతెలిపింది. ఉత్తర, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని రాష్ట్రాల్లో రుతుపవనాల ప్రభావం తక్కువగా ఉండవచ్చని ఐఎండీ అధికారులు చెప్పుకొచ్చారు. జూన్, సెప్టెంబర్ మధ్య దేశవ్యాప్తంగా సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే, జమ్మూ కాశ్మీర్, లడఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లోని గంగా ప్రాంతం, దక్షిణ ఛత్తీస్‌గఢ్, ఈశాన్య రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని చీఫ్ చెప్పారు. కాగా, జూన్- సెప్టెంబర్ మధ్య సగటు (ఎల్‌పీఎ)లో 106 శాతం వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి చీఫ్ మత్యుంజయ్ మహపాత్ర తెలిపారు. ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, పంజాబ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్ సహా వాయువ్య భారతదేశంలో సాధారణ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఇక, వర్షాధార వ్యవసాయ రంగంలో కూడా సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇందులో రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, జార?ండ్, ఒడిశా రాష్ట్రాలు ఉన్నాయి.జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ మధ్య దేశం మొత్తం 87 సెంటీ మీటర్ల సగటు వర్షపాతం నమోదు అవుతుందని ఐఎండీ చీఫ్ మహాపాత్ర చెప్పారు. మధ్య భారతం, దక్షిణ ద్వీపకల్పంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. నైరుతి రుతుపవనాలు దక్షిణ, తూర్పు మధ్య బంగాళాఖాతంలోని చాలా ప్రాంతాలకు విస్తరించాయని పేర్కొన్నారు. రాబోయే ఐదు రోజులలో రుతుపవనాలు దక్షిణ అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరిలోని కొన్ని ప్రాంతాల్లో ఈశాన్య రాష్ట్రాలలోకి ప్రవేశించడానికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పాడుతాయి.

ఆదిలాబాద్‌లో... రైతన్నలపై లాఠీచార్జి

(మొదటిపేజీ తరువాయి)

వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతన్నలపైన దాడులు జరుగుతుంటే ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉండడం సిగ్గుచేటు అని కేటీఆర్ మండిపడ్డారు. రాజకీయాలు పక్కన పెట్టి రైతన్నల సమస్యలను పట్టించుకోవాలని ముఖ్యమంత్రికి కేటీఆర్ సూచించారు. ఐదు నెలల్లోనే రాష్ట్రం వ్యవసాయ సంక్షోభంలో కూరుకు పోవడం ముమ్మాటికి ప్రభుత్వ పరిపాలన వైఫల్యమే. రాష్ట్రంలో రైతన్నల సమస్యలపైన ముఖ్యమంత్రి వెంటనే ఒక ఉన్నత స్థాయి సవిరీక్ష సమావేశం నిర్వహించాలి. రైతన్నలపైన లాఠీచార్జ్ చేసిన అధికారులపైన కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతన్నలపైన ప్రభుత్వ దాడులు ఇలానే కొనసాగితే బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదని కేటీఆర్ హెచ్చరించారు.

విత్తనాల కోసం బారులు తీరిన రైతన్నలపై లాఠీచార్జ్ అత్యంత దారుణం అన్న కేటీఆర్, ఇది రైతన్నలపైన ప్రభుత్వ దాడి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లో రాష్ట్ర వ్యవసాయాలను ముఖ్యంగా రైతన్నల పరిస్థితి పూర్తిగా దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతన్నలకు కావాల్సిన సాగునీటి నుంచి మొదలుకొని, రైతుబంధు పెట్టుబడి సహాయం వరకు, చివరికి కనీసం విత్తనాలు అందించలేని దుర్మార్గపూరిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మార్పు తెస్తాం, ప్రజాపాలన అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రైతన్నలపైన లాఠీఛార్జ్ పేరుతో దాడులు చేయడమే కాంగ్రెస్ పార్టీ తీసుకువస్తామన్న మార్పా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగం ఎలాంటి ఆందోళన పడకుండానే విత్తనాలు, ఎరువులు, 24 గంటల ఉచిత విద్యుత్తు ఇలా తమకు కావాల్సిన అన్నింటిని సాఫీగా

అందుకున్నదని, కేవలం 5 నెలల్లోనే పరిస్థితి పూర్తిగా తారుమారు అయిందన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ పరిపాలన వైఫల్యం అని కేటీఆర్ మండిపడ్డారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రైతన్నలు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైంది, మరోవైపు విత్తనాలు కూడా అందించలేని నిస్సహాయ స్థితికి చేరుకుందని కేటీఆర్ విమర్శించారు. రీక్ష్ట ప్రభుత్వం రైతన్నలపై చేసిన లాఠీ చార్జ్ పట్ల వెంటనే క్షమాపణ చెప్పాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, వ్యవసాయ వ్యవసాయ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ఈ సందర్భంలో, ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారం పేరిట, ఢిల్లీ పర్యటన పేరిట రైతాంగాన్ని పట్టించుకోకపోవడం పైన కేటీఆర్ మండిపడ్డారు. ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టి రైతు సమస్యల పైన దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు వ్యవసాయ శాఖ మంత్రి రాష్ట్రంలో విత్తనాల కొరత, పంపిణీ, ప్రభుత్వ వైఫల్యంపైన వెంటనే ఒక ఉన్నత స్థాయి సవిరీక్ష సమావేశం ఏర్పాటు చేసి రైతన్నల కష్టాలు తొలగించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈరోజు రైతన్నలపైన లాఠీ చార్జ్ చేసిన పోలీస్ అధికారుల పైన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కేటీఆర్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రైతన్నలపైన ప్రభుత్వం ఇలా లాఠీ చార్జీల పేరుతో దాడులకు పాల్పడితే ఊరుకునేది లేదని రాష్ట్ర రైతన్నలకు అండగా ఉంటామని, అవసరమైతే పార్టీ తరపున విస్తృతమైన నిరసనగా కార్యక్రమాలకు పిలుపునిస్తామని కేటీఆర్ ప్రభుత్వానికి హెచ్చరించారు.

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మూడురోజుల కార్యక్రమాలను పార్టీ ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న తెలంగాణభవన్‌లో నిర్వహించే ముఖ్య కార్యక్రమానికి కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ వేడుకల్లో తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరులను స్మరించుకోనున్నారు. వారి త్యాగాలను గుర్తు చేసుకో నున్నారు. దశాబ్దకాలంపాటు ప్రగతిని సాధించి దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలిపిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కేసీఆర్ పునరుద్ఘాటించారు. ఈ చారిత్రక సందర్భంలో దశాబ్ది ముగింపు వేడులను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా కార్యకర్తలు, పార్టీ అందించే సూచనలను అనుసరించి ముగింపు వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జూన్ 1న వనివారం గన్‌పార్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్‌బండ్‌పై ఉన్న అమరజ్యోతి వరకు రాత్రి 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహిస

జూన్ 7 వరకు ప్రజావాణి ఉండదు

జిల్లా కలెక్టర్ కోయ హర్ష

నారాయణపేట, మే 28 (నిఘా న్యూస్): జూన్ 2 వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు, అలాగే జూన్ 4వ తేదీ న పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం అధికారులు, సిబ్బంది మహబూబ్ నగర్ లో స్ట్రాంగ్ రూమ్ వద్ద ఉన్నందున జూన్ 7 వ తేదీ వరకు ప్రజావాణీ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ హర్ష నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఎవరు కూడా సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆయన సూచించారు. ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ కోరారు. ఎన్నికల లెక్కింపు పూర్తయ్యాక ప్రజల సమస్యలను కలెక్టర్ కార్యాలయంలో సమర్పించు కోవచ్చని ఆయన తెలిపారు.

చిలుకా నగర్ లో ఎన్టీఆర్ 101 వ జయంతి

చిలుకా నగర్, మే 28 (నిఘా న్యూస్): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారకరామారావు 101వ జయంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం లోని చిలుకా నగర్ డివిజన్ చిల్కానగర్ చౌరస్తా లో ఎన్టీఆర్ చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చిలుకా నగర్ డివిజన్ అధ్యక్షులు పబ్బతి శేఖర్ రెడ్డి, డాక్టర్ అశోక్, ఇమామ్, ఖాసీం, శంకరయ్య హేమంత్ కుమార్ గౌడ్ మౌలాలి, శివ, గాంధీ కార్యకర్తలు పాల్గొని స్వర్గీయ ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ చిలుకానగర్ డివిజన్ అధ్యక్షులు పబ్బతి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివి అని, ప్రతి పేద కుటుంబంలో వెలుగులు నింపిన మహనీయుడని అన్నారు. ఏ మనిషి అయిన విజయపథంలో నడవాలంటే అకుంఠితదీక్ష ఉండాలనీ, ఆయన మాటల్లో చెప్పడమే కాకుండా చేతలతో చేసి చూపించిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగు ప్రజలు ఉన్నంత కాలం ఆయన పేరు చిరస్మరణీయంగా నిలిచి పోతుందన్నారు.

ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మ బంధువు

దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ

మధిర, మే 28 (నిఘా న్యూస్): సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని త్రికరణ శుద్ధిగా నమ్మిన ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మబంధువు అని దెందుకూరు మాజీ సర్పంచ్ కోట విజయశాంతి సొసైటీ చైర్మన్ వెంకటకృష్ణ దంపతులు కొనియాడారు. ఎన్టీఆర్ 101వ జయంతిని పురస్కరించుకుని ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ, తెలుగు జాతికి స్ఫూర్తి, కీర్తి అన్న ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనే ఒక సామాన్య రైతు బిడ్డ అయిన తారక రాముడిని మహా నాయకునిగా తీర్చిదిద్దాయని పేర్కొన్నారు.

ఖమ్మం రహదారిపై ఖాళీ బిందెలతో నిరసన

రూరల్ ఎంపీడీవో శ్రీనివాస్ వివరణ

పాలేరు, మే 28 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో నీటి సమస్యలు రోజురోజుకు పెరిగి పోతున్నాయి. నీళ్లు లేవనే ఆరోపణలతో ఖాళీ బిందెలు,బకెట్లతో రోడ్లపై ఆందోళనకు దిగుతున్నారు. గ్రామస్తులు, మహిళ ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గం, ఖమ్మం రూరల్ మండలంలో గొల్లగూడెం గ్రామంలో మంగళవారం నీళ్లు లేవనే ఆరోపణతో ప్రధాన రహదారులపై నిరసన తెలిపిన గ్రామ ప్రజలు మహిళలు. నీళ్లు లేవు అంటూ ఖమ్మం టు వరంగల్ ప్రధాన రహదారిపై కాళీ బిందెలు, బకెట్లతో సుమారు రెండు గంటల పాటు ఆందోళనకు దిగారు. దీంతో ఆ రహదారిపై వెళ్తున్న వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ అయినది. వాహనదారులు ఎంత చెప్పినా వినని మహిళలు ఆగ్రహంతో రగిలిపోయారు. దీంతో స్థానికులు కలుగజేసుకొని సర్దిచెప్పడంతో వారి ఆందోళన విరమించు కున్నారు.గొల్లగూడెం గ్రామంలో నీళ్ల కోసం మహిళలు నిరసన చేసిన సంఘటనపై ఎంపీడీవో శ్రీనివాస్ వివరణ ఇచ్చారు. పాతకాలం నాటి బోరును ఓ పార్టీకి చెందిన నాయకుడు బోరును పూడ్చడంతో కొందరు మహిళలు ఆ బోరును వెలికి తీయాలని ఆందోళనకు దిగారని విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి దగ్గరుండి ఆ బోరుని వెలికి తీయించామని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు.

హెచ్ బి కాలనీలో ఎన్టీఆర్ జయంతి

హాజరైన మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్ సుభాష్ రెడ్డి,కార్పొరేటర్ ప్రభుదాస్

మౌలాలి, మే 28 (నిఘా న్యూస్): దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 101వ జయంతి సందర్భంగా కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ హెచ్ బీ కాలని ప్రధాన కూడలిలో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ ఎన్టీఆర్ యుగపురుషుడని, తెలుగు రాష్ట్రాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివి అని, ప్రతి పేద కుటుంబంలో వెలుగులు నింపిన మహనీయుడని అన్నారు. ఏ మనిషి అయిన విజయపథంలో నడవాలంటే అకుంఠితదీక్ష ఉండాలనీ, ఆయన మాటల్లో చెప్పడమే కాకుండా చేతలతో చేసి చూపించిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. నందమూరి తారక రామారావు అన్నదాన ట్రస్టు అన్నదానం 2500 మందికి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, స్థానిక నాయకులు టి జి కె మూర్తి, మన్నె సుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్యేలు బేతి సుభాష్ రెడ్డి, ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, ఉమా మహేశ్వర రావు, జలగం వెంకటేష్, వీర భద్ర రావు అమర కుమార్, సురేందర్ నరసింహ రావు సురేష్ సాయి సుధీర్, తెలుగు దేశం పార్టీ కార్యాలయం వారు భక్కిన నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్, నర్సిరెడ్డి, అశోక్ కుమార్ గౌడ్, పిపి ప్రసాద్, తాతినేని భాస్కర రావు, బండి వేంకటేశ్వర రావు, నాగ మల్లీశ్వరి వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. మల్లేశ్ గౌడ్, పూస రమేష్, చక్రవర్తి, బాలయ్య గౌడ్, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్థంభం

మార్పించాలని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మికి స్థానికుల వినతి

మల్కాజిగిరి, మే 28 (నిఘాన్యూస్): రేపో, మాపో విరిగిపడేలా ఉన్న హైటెన్షన్ విద్యుత్ స్తంభాలను మార్పించరూ అంటూ వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వెస్ట్ దీన్ దయల్ నగర్ వాసులు, కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మిని కోరారు. రోడ్ నెంబర్ వన్ వినాయక్ నగర్ నివాసితులు ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాల వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు, మూడు చిన్నపాటి వర్షాలతో పాటు తీవ్రమైన గాలి దుమారానికి వెస్ట్ దీన్ దయాల్ నగర్ రోడ్డు నెంబర్ వన్ దుర్గారెడ్డి పుష్పలత రెడ్డి. హైటెన్షన్ 11 కేవీల రెండు విద్యుత్ స్తంభాలు వినాయక నగర్ వైపు ఒరిగిపోయి ఉన్నాయని చెప్పారు. రానున్న ఈదురు గాలులతో కురిసే వర్షానికి ఖచ్చితంగా ఈ హైటెన్షన్ విద్యుత్ స్తంభం ఎటువైపు కులుతుందో తెలియక స్థానికులు,అటు వాహనదారులు, ఇటు వెస్ట్ దీన్ దయాల్ నగర్ రోడ్ నెంబర్ వన్ నివాసితులు భయాందోళనకు గురి అవుతున్నారని తెలిపారు. గత పదవ తారీకు నాడు వినాయక నగర్, వెస్ట్ దీన్ దయాల్ నగర్ వాసులు కృపా కాంప్లెక్స్ వద్ద ఉన్న ఎలక్ట్రి కల్ ఆఫీస్ ఏఈని కలిసి తమ గోడుని తెలియ జేశామన్నారు. ఏఈ, ఎలక్షన్ డ్యూటీలో ఉన్నారని , ఎలక్షన్స్ త దనంతరం మీ సమస్య పరిష్కారం అవుతుందని అక్కడున్న లైన్ మెన్లు, కొంతమంది సిబ్బంది తమకు తెలియజేశారని తెలిపారు. కానీ ఇప్పటి దాకా ఏఈ కానీ, సిబ్బంది కానీ ఈ విద్యుత్ స్తంభా న్ని మార్చక పోవటమే కాకుండా, గత రెండు మూడు రోజుల నుంచి చెట్ల కొమ్మలని తొలగించ డానికి మాత్రం మా బస్తీల లో తిరుగుతున్నారని చెప్పారు. కనీసం కన్నెత్తి ఈ స్తంభాల వైపు చూడ టం లేదని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరిదైనా ప్రాణాలు పోతే తప్ప ఏఈ, సిబ్బంది స్పందించరా అని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా వెంటనే ఈ స్తంభాన్ని మార్చాలని ప్రజల ప్రాణాలను కాపా డాలని కాలనీ వాసులు ఏఈని కోరారు. ఈ కార్య క్రమంలో పుష్పలత రెడ్డి, లక్ష్మి, పద్మ, రాధిక, రాధ తదితరులు పాల్గొన్నారు.

బుల్కాపూర్ నాల పూడిక తీతను చేపట్టాలి

కమిషనర్ ప్రదీప్ కుమార్ ను కోరిన పంచవటి కాలని వాసులు

రాజేంద్రనగర్, మే 28 (నిఘా న్యూస్): మణికొండ మున్సిపల్ పరిది పంచవటి కాలనీలో రహదారులన్నీ గోతులమయంగా మారి ప్రజలు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని కావున వెంటనే మరమ్మతులు చేపట్టాలని మణికొండ పంచవటి కాలనీ వాసులు కమిషనర్ ను కోరారు. పంచవటి కాలనీలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ పర్యటించారు. ఈ మేరకు కాలనీవాసులు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో ఇష్టానుసారంగా అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిపై తక్షణమే చర్యలు తీసుకుని నిబంధనలకు ప్రకారమే భవన నిర్మాణాలు చేపట్టే విధంగా చూడాలని కోరడం జరిగిందన్నారు. అలాగే బుల్కాపూర్ నాలా పూర్తిగా అన్యాక్రాంతం అయ్యిందని నాలాను పరిరక్షించి వర్షాకాలానికి ముందుగానే పూడిక తీత తీయాలని అన్నారు.వర్షం కురిసిన ప్రతిసారి తమ కాలని మొత్తం నీట మునుగు తుందని దీంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది అన్నారు.అధికారులకు పలుమార్లు విన్నవించిన తమ సమస్యను మాత్రం పట్టించు కోవడంలేదని వాపోయారు. ఇప్పటికైనా తమ కాలని సమస్యలపై దృష్టి కేంద్రీకరించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరడంతో కమిషనర్ సానుకూలంగా స్పందించారని అన్నారు. శ్రీపతిరెడ్డి వై.జి.కే.మూర్తి రామసుబ్బారెడ్డి రవీందర్ రెడ్డి లక్ష్మికాంత్ రెడ్డి రాఘవారెడ్డి వినతి పత్రాన్ని అందజేసిన వారిలో ఉన్నారు.

సహకార రుణాలను వెంటనే చెల్లించాలి

సహకార సంఘం అధ్యక్షుడు బుర్కుంట సతీష్

శంషాబాద్, మే 28 (నిఘా న్యూస్): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ సంఘంలోని వ్యవసాయ దారులందరు పొందిన స్వల్పకాలిక మధ్యకాలిక దీర్ఘకాలిక ఋణాలను సకాలములో చెల్లించాలని అలాగే తిరిగి రుణ సౌకర్యము అర్హత పొందగలరని సహకార సంఘం అధ్యక్షుడు బుర్కుంట సతీష్ సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ మల్కారం పాలకవర్గ సమావేశము మంగళవారం అధ్యక్షుడు బుర్కుంట సతీష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ సంఘంలో ఋణాలు పొందినవారు త్వరితగతిన చెల్లించి సంఘం అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు.మన సంఘ పరిధిలో గ్రామ ప్రజలకు రైతు సభ్యులకు వారి అవసరం తీర్చుటకు స్థానిక మల్కారం గ్రామం సర్వే నెం 43 లో రెండు ఎకరాల స్థలంలో నాబార్డ్ వారి సహకారంతో ఏమ్.టీ గోదాము నిర్మించుకొనటకు తీర్మానించడం జరిగిందని అలాగే పాత అప్పులు వసూలు చేయుటకు రసాయనిక ఏరువులు అమ్ముటకు, నూతన ఋణాలు ఎల్టీ అప్పులు ఐదు కొట్లు పంట ఋణాలు రెండు కోట్ల రూపాయల మంజూరు గురించి సుదీర్ఘంగా చర్చించడం జరిగిందనీ అన్నారు.కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు మేకల ప్రభు సాగర్ డైరెక్టర్లు అయినాల రవికాంత్ రెడ్డి కాసుల బాల్ రాజ్ గౌడ్ హీరేకర్ శివాజీ పిండి లక్ష్మి కృష్ణారెడ్డి బోనగిరి సత్తయ్య తెలుగు శంకరయ్య రెడ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతి మరువని మహానేత ఎన్టీఆర్

మల్కాజ్గిరి తెలుగుదేశం నేతల నివాళి

మల్కాజిగిరి, మే 28 (నిఘాన్యూస్): తెలుగు జాతి మరువని మహానేత ఎన్టీఆర్ అని టీడీపీ నాయకులు అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు101వ జయంతిని మల్కాజిగిరి అసెంబ్లీ నియోజ కవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వ హించారు.మౌలాలి డివిజన్ పరిధిలోని సాయినాథ పురంలో గల జనాభ్యుదయ సంఘంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి కేక్ కట్ చేశారు. తదనంతరం వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ పౌరాణిక, జానపద, చారిత్రాత్మక, సాంఘిక చిత్రాలలో నటుడుగా ఎన్టీఆర్ అనేక పాత్రలను అవలీలగా పోషించి తనకు తానే సాటి అని నిరూపించుకున్నారన్నారు. తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చిర స్థాయిగా నిలిచి పోయిన మహా నటుడు ఎన్టీఆర్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రారంభించి పేద ప్రజల హృదయాల్లో కొలువైనారని తెలిపారు. తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా, తలెత్తుకుని గర్వం గా ఉండేలా చేసిన మహా నేత ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోఆర్డినేటర్స్ వగ్గు చంద్రశేఖర్ రావు, కరణం గోపి, పిట్ల రామ కృష్ణ ముదిరాజ్, వెంకటా పురం డివిజన్ అధ్యక్షు డు, కంటెస్టెడ్ కార్పొరేటర్ గొల్లగూడ శ్రీనివాస్, మౌలాలి డివిజన్ అధ్య క్షుడు బుర్ర రాజుగౌడ్, ఈస్ట్ ఆనంద్ బాగ్ అధ్య క్షుడు రమేష్, మహిళా రాష్ట్ర కార్యదర్శులు నరసమ్మ, లలిత చౌదరి, విశాల, నాయకులు సోమ శేఖర్, సుమన్, సుధాకర్, మధు, లక్ష్మణ్, ఈశ్వర్, జనాభ్యుదయ సంఘం నిర్వాహకులు జిఎస్ రావు, రామకృష్ణ, మురళీ కృష్ణ, శ్రీనివాస్, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయంలో పూజలు

పహాడీషరీఫ్, మే 28 (నిఘా న్యూస్): మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాలలో వెలిసిన సూర్యగిరి ఎల్లమ్మ తల్లిని నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అపంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సప్పిడి రాజు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దు.

కారేపల్లి, మే 28 (నిఘా న్యూస్): కారేపల్లి మండల వ్యాప్తంగా రైతులు వ్యవసాయ సీజన్ లో నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని, నాణ్యమైన విత్తనాలను కొని సాగు చేసుకోవాలని కారేపల్లి ఎస్సై ఎన్ రాజారామ్ సూచించారు. కారేపల్లి మండల పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యతతో కూడిన విత్తనాలు కొనుగోలు చేసి విత్తుకొని అధిక దిగుబడులు సాధించుకోవాలని అన్నారు. షాపులలో కాకుండా బయట ఎక్కడ కూడా విత్తనాలు కొనుగోలు చేయవద్దని రైతులకు ఆయన సూచించారు. సూచించారు. కారేపల్లి మండల పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యతతో కూడిన విత్తనాలు కొనుగోలు చేసి విత్తుకొని అధిక దిగుబడులు సాధించుకోవాలని అన్నారు. షాపులలో కాకుండా బయట ఎక్కడ కూడా విత్తనాలు కొనుగోలు చేయవద్దని రైతులకు ఆయన సూచించారు.

ఎన్ టి ఆర్ భవన్ లో రక్తదాన శిబిరం

హైదరాబాద్, మే 28 (నిఘా న్యూస్): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపాక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారకరామారావు 101వ జయంతి సందర్భంగా ఎన్ టి ఆర్ భవన్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో తెలుగుదేశం పార్టీ చిలుకా నగర్ డివిజన్ అధ్యక్షులు పబ్బతి శేఖర్ రెడ్డి 18 ఒకసారి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు డాక్టర్ అశోక్, డాక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దీనబంధు కాలోనిలో..

ఛాయ్ ఫర్ సఫాయి ప్రోగ్రాం

కూకట్ పల్లి, మే 28 (నిఘా న్యూస్): ప్రజలు చెత్త ఎక్కడ పడితే అక్కడ వేస్తున్నారని కూకట్ పల్లి మున్సిపల్ అధికారులు ఒక వినూత్న ఆలోచనకు తెరలేపారు. కూకట్ పల్లి జోన్ పరిధిలో ఛాయ్ ఫర్ సఫాయి ప్రోగ్రాం ను నిర్వహించి ప్రజలకు అవగాహనను కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిఓ ఇంద్రసేన ఆధ్వర్యంలో దీనబందు కాలనిలోని నీళ్ల వంతెన మీద కాలనీ వాసులు అటు నుంచి వెళ్లే ప్రయాణికులు ఎక్కువగా చెత్త వేస్తున్నారని ఆ ప్రదేశాన్ని అందంగా అలంకరించి ఇక్కడ చెత్త వేయకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దీనబందు కాలనీ అధ్యక్షుడు మహేందర్ నాయక్, సి.ఓ సుజాత, ఎస్.ఆర్.పి విజయ్ కాంత రెడ్డి, ఎస్.ఎఫ్.ఐ రవీంద్ర నాయక్, ఆర్.పి.ఎస్ ప్రమీల, సంగీత, కైలాష్, ఆర్కే పటేల్, ఎస్.హెచ్.జి సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి చేయూత

ముస్తాబాద్, మే 28 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో రెండు రోజుల క్రితం సాధాల శంకర్ ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని మరణించడం జరిగింది. అతనిది నిరుపేద కుటుంబం అతనికి ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు.మృతుని భార్య మానసిక స్థితి సరిగా లేదని వారిది నిరుపేద కుటుంబమని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజమల్లు పేర్కొన్నారు.గ్రామంలోని యువకులు గ్రామంలోని పెద్దమనుషులు తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందించారు.ముఖ్యంగా గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు విద్యాసాగర్ రావులకు విషయం తెలపగానే పదివేలు మాచేటి లచ్చయ్య ఐదు వేలు జూకంటి హనుమంతరావు ఐదువేల ఆర్థిక సాయం అందించారు.మాజీ సర్పంచ్ తాడప జ్యోతి ఎల్లంతో పాటు ఎవరికి తోచిన విధంగా వారు మొత్తం 60 వేల రూపాయలు ఆ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో తాడేపు ఎల్లం గాడిచర్ల దేవయ్య, కొమ్మెట రాజమల్లు, బాపురెడ్డి, కిషన్, రామచంద్రం, భరత్, రాజిరెడ్డి, నర్సింలు, నరేష్, దేవయ్య పెద్దమనుషులు, నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా జరగాలి

- సూక్ష్మ పరిశీలకులు పాత్ర అత్యంత కీలకం
- జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జీలాని సమూన్

శ్రీకాకుళం, మే 28 (నిఘా న్యూస్): ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో ఓట్లను లెక్కించే ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు నిర్వర్తించే పాత్ర అత్యంత కీలకమని,సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను శాంతియుతంగా నిర్వహించేందుకు కలిసికట్టుగా పని చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జీలాని సమూన్ లెక్కింపు ప్రక్రియ సూక్ష్మ పరిశీలకులకు ఆదేశించారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ ఆడిటోరియంలో సార్వత్రిక ఎన్నికలు-2024 నేపద్యంలో జూన్ 4వ తేదీన నిర్వహించనున్న లెక్కింపు ప్రక్రియపై సూక్ష్మ పరిశీలకుల శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎన్నికల అధికారి డా. మనజీర్ జీలాని సమూన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మే13న పోలింగు రోజున ఎంతో కీలకమైన బాధ్యతలు నిర్వహించడం జరిగిందని,ఆ క్రమంలో సూక్ష్మ పరిశీలకుల మంచిగా పనిచేసారని,పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవడం జరిగిందన్నారు.గత ఆరు నెలలుగా ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు రిటర్నింగ్ అధికారులు నుంచి వివిధ స్థాయిలో అధికారులు సిబ్బంది తదితరులు పని చెయ్యడం జరిగిందన్నారు. పోలింగ్ రోజున మనందరం కలిసి కట్టుగా ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా కౌంటింగ్ దశకు చేరుకున్నట్లు తెలిపారు.అయితే మరో కీలక మైన బాధ్యతలు మనందరిపై ఉందని తెలిపారు.జూన్ 4వ తేదీన ఓట్లను లెక్కించే ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమన్నారు. పోలింగ్ రోజున కష్టతరమైన విధులను, బాధ్యతలను సూక్ష్మ పరిశీలకులు ఎంతో ఇష్టంగా చేశారని తెలిపారు.జూన్ 4 వ తేదీన లెక్కింపు కేంద్రాల్లోని ప్రతి టేబుల్ వద్ద ఒక సూక్ష్మ పరిశీలకుని నియమించడం జరుగుతుందన్నారు. నిబంధనల మేరకు సజావుగా లెక్కింపు ప్రక్రియ పూర్తి చేయడానికి సూక్ష్మ పరిశీలకులు కృషి చేయాలని, పోస్టల్ బ్యాలెట్,ఈటీపిబిఎస్, ఈవిఎమ్ లలో ఓట్లు,వివి పాట్స్ ఓటర్ స్లిప్స్ లెక్కింపు చెయ్యాల్సి ఉంటుందని పేర్కొన్నారు.సూక్ష్మ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులు పోలింగ్ రోజు ఎంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారు. కౌంటింగ్ ప్రక్రియలో పోస్టల్ బ్యాలెట్‌లను నిర్వహించడం, ఎలక్ట్రానిక్‌గా ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టమ్ (ఈ.టీ.బి.పి.ఎస్), ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌లు (ఈ.వి.ఎం.)

మరియు ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రైల్స్ (వి.వి.పాట్ ట్రయల్స్) వంటి వివిధ అంశాలను మైక్రో అబ్జర్వర్స్ నిశితంగా పరిశీలించడం ఉంటాయన్నారు. పవర్ ఫాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి స్థాయిలో ఈ మొత్తం ప్రక్రియను వివరించడం జరిగిందన్నారు.కొన్ని సందర్భాలలో పరిశీలకులుగా తీసుకోవలసిన జాగ్రత్తలు విషయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.వాటికి అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు నిర్ణయాలు తీసుకుంటారని జిల్లా ఎన్నికల అధికారి తెలియచేశారు. ఫ్రీ, ఫెయిర్,పారదర్శకంగా ఓట్ల లెక్కింపు చెయ్యడం మీ అందరిపై ఉన్న ప్రాధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపులో పరిశీలన ప్రక్రియలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని,ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించడంలో మీ మీ వంతు పనితనం ముఖ్యం అని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డు తప్పనిసరి అని లెక్కింపు కేంద్రం వద్ద అల్పాహారం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ శిక్షణా తరగతుల కార్యక్రమంలో నోడల్ అధికారి ఎన్ బాలాజీ, మాస్టర్ ట్రైనర్లు శేషగిరి,మెప్మా పీడీ కిరణ్ కుమార్, ఎల్డిఎం సూర్య కిరణ్,సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విశ్వ మోహన్ రెడ్డి, సూక్ష్మ పరిశీలకులు పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్ లో వరల్డ్ హంగర్ డే

లాభాల్లో ఐదు శాతం ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు

కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి

బాలాపూర్, మే 28 (నిఘా న్యూస్): ఆకలి రహిత ప్రపంచం సాధన దిశగా మలబార్ గ్రూప్ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ 51 వేల పౌష్టికాహార ప్యాకెట్లను పంపిణీ చేయడానికి నిర్ణయించడం అభినందనీయమని గడ్డి అన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ స్టోర్ లో జరిగిన వరల్డ్ హంగర్ డే లో ఆయన పాల్గొని మాట్లాడారు. గల్ఫ్ దేశాలలో కొన్ని కేంద్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాలతో సహా 16 రాష్ట్రాలలో విస్తరించి 37 నగరాలలో అమలు చేయబడుతుందని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం నేడు 31వేల మందికి పౌష్టికాహారం ప్యాకెట్లు అందజేస్తుండగా ఇకముందు 51వేల మందికి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ రిద్దిష్, మేనేజర్ రమేష్ యుగేందర్ వినియోగదారులు పాల్గొన్నారు.

జువైనల్ హోమ్ నుంచి 11 మందికి విముక్తి

సైదాబాద్, మే 28 (నిఘా న్యూస్): బీహార్ నుంచి మద్రాస్ లో చదువుకునేందుకు వచ్చిన 11 మంది విద్యార్థులను పోలీసులు జువైనల్ హోమ్ కు తరలించారు. పాతబస్తీలో పనిచేయడానికి తీసుకొచ్చారని అనుమానంతో జువైనల్ హోం కు తీసుకొచ్చినట్లు పోలీసులు తెలిపారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రెహమాన్ బిగ్ పోలీసులతో మాట్లాడి వారిని జువైనల్ హోమ్ నుండి విడిపించి వారిని తిరిగి మద్రాసుకు పంపించారు.

మిడుతూరులో.. జయ దేవానంద స్వామి ధార్మిక ప్రవచనాలు

కర్నూలు, మే 28 (నిఘా న్యూస్): మండల కేంద్రమైన మిడుతూరు నందు వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీమద్రామాయణం, బుధవారం మహాభారతం, గురువారం భగవద్గీతలపై జయదేవానంద స్వామిచే ధార్మిక ప్రవచనాలు, ప్రతి రోజు భజనలు, శుక్రవారం గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక భజన మండలిచే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచారకులు చెంచు రామ్మోహన్ రావు, రామకృష్ణారెడ్డితో పాటు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

నారాయణ పేట, మే 28 (నిఘా న్యూస్): నారాయణపేట జిల్లా మక్తల్ లో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్ణాటక కు చెందిన ఆర్టీసీ బస్సు బైక్ ఢీకొని ఇద్దరి యువకులు మృతి చెందారు. ఒకరు పరిస్థితి విషమంగా ఉందని, మెరుగైన వైద్యం కోసం మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన ఇద్దరు యువకులు మక్తల్ ఫోటో స్టూడియోలో పనిచేస్తున్న రఘు, వెంకటేష్‌గా గుర్తించిన పోలీసులు.మహేష్ పరిస్థితి విషమించడంతో జిల్లా ఆస్పత్రికి తరలించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మేడిపల్లి, మే 28 (నిఘా న్యూస్): విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను కత్తిరించుట కోసం మంగళవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు పిర్జాదిగూడ మున్సిపల్ పరిధిలోని 33/11 కె వి సబ్ స్టేషన్ పరిధిలోని ఇంద్రప్రస్థ, సాయి మహదేవ్ నగర్, సాయి ఐశ్వర్య కాలనీ, వెంకటరమణాపురం, సత్యనారాయణపురం, విష్ణుపురి కాలనీ, పర్వతాపూర్ 33/11 లోగల విష్ణుపురి కాలనీ, లేక్ వ్యూ కాలనీ, భవాని నగర్, పన్నాల ఎనక్లేవ్, సాయి కృష్ణ నగర్ ఫేస్ 1 ఆండ్ 2, వినాయక నగర్, సాయి ఐశ్వర్య కాలనీ రోడ్ నెంబర్ 3 ఆండ్ 6 మొదలగు కాలనీలలో విద్యుత్‌కి అంతరాయం ఉంటుందని ఎ ఈ సత్యనారాయణ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో సిఎస్ కబ్జాలపై విచారణ

- బినామీల పేరుతో సిఎస్ భూములు కొనుగోలు
- ఆరోపించిన పీతల మూర్తి

విశాఖపట్నం, మే 28 (నిఘా న్యూస్): విశాఖ, విజయనగరం జిల్లాల్లో బినామీ పేర్లతో సిఎస్ భూములు కొనుగోలు చేశారని కార్పొరేటర్ పీతల మూర్తి ఆరోపించారు. ఈ మేరకు పౌర గ్రంథాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిపై మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. భూములు అమ్మిన వారికి ఫ్రీ హోల్డ్ సర్టిఫికేట్లు ఇచ్చి మిగతావారి రిజెక్ట్ చేశారన్నారు. సిఎస్ కుమారుడు నేతృత్వంలో జరిగిన భూ కుంభకోణాలన్నీ జరిగాయన్నారు. త్రిలోక్, సుభాష్ ల పేరు మీద ఆ భూములన్నీ రిజిస్టర్ చేశారని చెప్పారు. నిజమైన అర్హులకు ఫ్రీ హోల్డ్ సర్టిఫికెట్ లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. స్వయంగా జవహర్ రెడ్డే రెవిన్యూ అధికారులను బయపెట్టి భూములు రాయించుకున్నారని ఆరోపించారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత ఈసీలు రాకుండా ఈసీ వెబ్ సైట్ ని బ్లాక్ చేసేసారని ఆరోపించారు. కేసులు పెడితే భయపడే వ్యక్తిని కాదని సిఎస్ పై చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. వారం రోజుల్లో కూటమి ప్రభుత్వం అధికారికంలోకి వస్తుందని జోష్యం చెప్పారు. కూటమి ప్రభుత్వంలో సిఎస్ భూ కబ్జాలపై విచారణ జరిపిస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా సిఎస్ ఆయన కుమారుడు అనుచరులు భూములు రాయించేసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని చెబుతున్న ఆరోపణలకు ఆధారాలు చూపించమని విలేకరులు పీతల మూర్తిని అడిగారు. బినామీల పేర్ల రిజిస్ట్రేషన్ సిఎస్,

ఆయన కుమారుడు అనుచరులవే అని చెప్పే సరేనా ఆధారాలు మూర్తి చూపించకపోవడం గమనార్హం. బాధితులను బెదిరించి బలవంతంగా 800 ఎకరాలని బినామీల పేర్లతో రిజిస్ట్రేషన్ చేయిస్తే వారిలోని కొందరైనా సరే మీ వెంట రావాలి కదా అన్న విలేకరుల ప్రశ్నకు మూర్తి తెల్ల మొహం వేయడం విశేషం. ప్రభుత్వ జీవో ప్రకారం కలెక్టర్ ఇచ్చిన ప్రోసీడింగ్ల కాపీలను, త్రిలోక్, సుభాష్ ల పేరు మీద జరిగిన రిజిస్ట్రేషన్లు చూపించి, సీఎస్ ఆయన కుమారుడి తాలుకావని ఏ విధంగా చెబుతున్నారని విలేకరులు అడగ్గా మూర్తి ఆధారాలు చూపించే సరైన సమాధానం ఇవ్వలేదు. సమావేశంలో జనసేన నాయకులు నాగలక్ష్మి, జనసేన చోడవరం ఇంచార్జ్ పి వి ఎస్ ఎన్ రాజు పాల్గొన్నారు.

కుళ్లిన పదార్థాలను వినియోగిస్తే వేటు తప్పదు

- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే ఉపేక్షించేది లేదు
- 120 మైక్రోన్ ప్లాస్టిక్ కవర్లు మాత్రమే వాడాలి
- నార్సింగి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్

రాజేంద్రనగర్, మే 28 (నిఘా న్యూస్): ఫ్రిడ్జిలో నిలువ ఉంచిన మాంసం అలాగే ఇతర ఆహార పదార్థాలను తిరిగి మరుసటి రోజున ఉపయోగించరాదని నార్సింగి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గండిపేట మండలం నార్సింగి మున్సిపల్ మంచిరేవు లలో ఉన్న పలు హోటల్స్ టిఫిన్ సెంటర్ల నిర్వహకులతో మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులకు పలు సూచనలు చేశారు.ఈ మేరకు కమిషనర్ మాట్లాడుతూ పాచిపోయిన మాంసం ఇతర ఆహార పదార్థాలను ఫ్రిడ్జిలో నిలువ ఉంచి మరుసటి రోజున వాడుతూ వినియోగదరుల జీవితాలతో చెలగాటం ఆడితే ఉపేక్షించేది లేదన్నారు. ఇలా చేస్తే మున్సిపల్ ఆక్ట్ 2019 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే 120 మైక్రోన్ కన్న తక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లను వాడోద్దని దానివలన పర్యావరణం కలుషితం అవుతుందని పేర్కొన్నారు. కావున మున్సిపల్ అధికారులు సూచించిన విధంగా నడుచుకోవాలన్నారు.

డోర్నకల్ లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

డోర్నకల్, మే 28 (నిఘా న్యూస్): తెలుగు జాతిని ప్రపంచానికి సినీ రంగంలోరాజకీయంగాగుర్తింపు తెచ్చి బడుగు బలహీన హరిజన గిరిజనులకు అండగా నిలిచిన నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను అభిమాన సంఘ నాయకుడు బిక్కసాని రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో ఎన్నో సినిమాలు తీసి డాక్టరేట్ పద్మభూషణం పద్మశ్రీ అవార్డులు అందుకొని, 19 82 మార్చి 29న తెలుగుదేశం పార్టీ ని ఆవిష్కరించి రాష్ట్ర లో అధికారంలోకి వచ్చిన వెంటనే పట్వారి వ్యవస్థను రద్దుచేసి మండల వ్యవస్థను ప్రారంభించి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ, హరిజన గిరిజన వెనుకబడిన కులాలకు ఇంటి నిర్మాణాలు రాజకీయ రిజర్వేషన్లు ఏర్పాటు చేసిన మహనీయుడు ఎన్టీఆర్, అలాంటి నాయకుడిని ఎప్పుడు మరవకూడదని ప్రపంచంలో ఏ నాయకుడికి లేని, అభిమానాన్ని ఎన్టీఆర్ సంపాదించు కున్నాడని రామకృష్ణ అన్నారు. ఈ వేడుకలలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, తాళ్లూరి హనుమ మాధ శ్రీనివాస్, శ్రీలం శ్రీనివాస్, గొర్ల సత్తిరెడ్డి పోటు జనార్ధన్. సింధు శేఖర్. వేణు. వీరబోయిన ఉపేందర్.. రావూరి మోహన్రావు, రావూరి వెంకట రామయ్య, ఏపూరి కృష్ణ, పాల్గొన్నారు.

రామంతపూర్ లో ఎన్టీఆర్ జయంతి

హాజరైన మహిళా నేతలు ప్రతిభ, విజయ

రామంతపూర్, మే 28 (నిఘా న్యూస్): రామంతా పూర్ నందమూరి తారకరామారావు అభిమాన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెహ్రూ నగర్ లో నిలువెత్తు ఎన్టీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఘనంగా నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బుర్ర మహేందర్ ముదిరాజ్ నడిగొట్టి చంద్రం, డాన్ బిక్పతి, గోపాల్, నరసింహ్మ, రమేష్, లక్ష్మణ్, సురేష్, శివ, కె.వెంకటేశ్వర్లు, రాఘవయ్య, మాచర్ల ప్రతిభ, విజయ, అనసూయ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

రాజ్యాధికారమే డిబీఎఫ్ అంతిమ లక్ష్యం

ఏబీఎస్, డిబిఎఫ్ నాయకులు

కలకోటి మహేందర్ మాదాసి

ములుగు, మే 28 (నిఘా న్యూస్): ఆదివాసీ పోరాట యోధులు, ఓరుగల్లు వీర వనితలైన సమ్మక్క-సారక్కకొమురంభీం ల స్ఫూర్తిగా సమ సమాజం కోసం దళిత బహుజన ఫ్రంట్ (డీబిఎఫ్) ఉద్యమిస్తుందని అసైన్డ్ భూమి సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ అన్నారు. మంగళవారం ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో వారీవురూ మాట్లాడుతూ రేపు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగబోయే డిబిఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 1995 లో ఏర్పడిన డిబిఎఫ్ సమాజంలో పీడించబడుతున్న ప్రజల పోరాట గొంతుగా నిలుస్తూ గత మూడు దశాబ్దాలుగా కళ్ళు లేని వారి వెలుగుగా కాల్లులేని వారి నడకగా చెవులు లేని వారి స్పందనగా మూగవారి గొంతుకగాఅనేక ప్రజా పోరాటాలకు నాంది పలుకుతూ బహుజన రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నాయకులు మేకల సాంబయ్య, గిన్నారపు ప్రసంగి, గిన్నారపు శ్రీకాంత్, సోయం సాయికుమార్, ఎడ్మ అశోక్, రాజేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల తనిఖీ

సిద్దిపేట, మే 28 (నిఘా న్యూస్): రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కొండపాక మండల వ్యవసాయ శాఖ సహాయ సంచాలక అధికారి ప్రియదర్శిని, ఏ ఈ ఓ రమ్యశ్రీ. అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని, కొండపాక, దుద్దెడ, వెలికట్ట ఎక్స్ రోడ్ ల వద్ద ఉన్న ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను, ప్రియదర్శిని,రమ్యశ్రీ ఆధ్వర్యంలో గజ్వేల్ డివిజన్ వ్యవసాయ శాఖ ఏడిఏ అధికారి బాబు నాయక్, విజిలెన్స్ ఎస్ ఐ సాయిరాంలతో కలిసి తనిఖీ చేశారు. ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల నిర్వాహకులు విక్రయిస్తున్న ఎరువులు, విత్తనాల వివరాలను, కేంద్రాల్లో నిల్వ అందుబాటులో ఉన్న సరకుల పరిణామానికి సంబంధించిన ధృవ పాత్రలను పర్శీలించారు. సరకుల పరిణామానికి సంబంధించిన నిల్వ ఏది వచ్చిన వాటి బిల్లుతో పాటు పి సీలు తప్పనిసరిగా ఉండాలని, పుస్తకంలో నమోదు చేయు నిల్వను గోడపలకపై చూపించాలని అన్నారు. ఎవరైనా దళారులు గ్రామాల్లోకి వచ్చి సంచుల్లో ఉన్న వదులైన పత్తి విత్తనాలు నాణ్యమైనవని నమ్మించి అమ్మినచో వారిపై పిడి యాక్ట్ కేసులు పెడతామని చెప్పారు. ఆగ్రోస్ సేవా కేంద్రాలను నిర్వహిస్తున్న వారు తప్పని సరిగా రైతులకు బిల్లును ఇవ్వాలని అన్నారు. అంతేకాకుండా పత్తి విత్తనాలను విక్రయించే నిర్వాహకులు ప్రభుత్వ గుర్తింపు పొందినవి మాత్రమే విక్రయించాలని, ఎమ్మార్పీ దరకంటే ఎక్కువ అమ్మకూడదని, అళ ఎవరైనా అమ్మినట్లు మా దృష్టికి వస్తే వారి లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని సంగెం భీమ లింగం కత్వ గేట్లు పాడైపోవడంతో వాటి స్థానంలో మూడు నూతన గేట్లను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన సొంత నిధులతో మంజూరు చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

-వలిగొండ, మే 28 (నిఘా న్యూస్):

ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం



వలిగొండ, మే 28 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శ్రీహనుమాను జయంతి సందర్భంగా ఉ.8.30ని. లకు శ్రీఆంజనేయ స్వామి వారికి 108 కలశాలతో అభిషేకం, ఉ.10.30 ని.లకు నాగవల్లి దళార్చన (ఆకుపూజ), అష్టోత్తరం, సింధూరార్చన. ఉ.11.30 ని.లకు పల్లకీ సేవ మ.12.00గం.లకు మహా నివేదన, మంగళ హారతి తదుపరి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో భక్తులు పాల్గొని శ్రీస్వామివారి కృపకు పాత్రులు కాగలరని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్.మోహన్ బాబు తెలిపారు.

ఘనంగా వీర సావర్కర్ జయంతి వేడుకలు

మోత్కూరు, మే 28 (నిఘా న్యూస్): మోత్కూర్ బిజెపి మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో వీర సవర్కర్ జయంతి వేడుకలను మంగళవారం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య మాట్లాడుతూ స్వాతంత్ర వీర దామోదర సావర్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి,అభినవ్ భారత్ సొసైటీ స్థాపకుడు ఫ్రీ ఇండియా సొసైటీ స్థాపకుడు,విప్లవ రాజకీయాలకు ఆధ్యుడు హిందూ మహాసభ స్థాపకుడు,భారత ప్రథమ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర రచయిత,రాష్ట్రీ స్వయం సేవక్ సంఘ స్థాపనకు ప్రేరకుడు, హిందుత్వ భావ జాలానికి ఆధ్యుడు ఐనా సావర్కర్ సేవలను గుర్తు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య,జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి,జక్క మోహన్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు గుడెపు మధుసూదన్, ప్రధాన కార్యదర్శిలు చేకూరి మల్లేశం,రాధారపు మల్లేశం, నాయకులు ముత్తినేని తిరుమలేష్, జినుకల దశరథ,మామిడాల యాకెష్,బిందెల శీను తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు ఎన్టీఆర్

విశాఖపట్నం, మే 2 (నిఘా న్యూస్): ఎన్టీఆర్ 101వ జయంతి ని శాసనమండలి సభ్యులు వ్యాపాడ చిరంజీవరావు విశాఖ టిడిపి కార్యాలయం లో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు జయంతిని నిర్వ హించారు. ఆయన చిత్రపటానికి టిడిపి నేతలు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చిరంజీవిరావు మాట్లాడుతూ ఎన్టీ రామారావు ఈ రాష్ట్ర ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నాడు తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు.

కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

- పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెకింపుతో ప్రక్రియ ప్రారంభం
- కౌంటింగ్ నిర్వహణపై అధికారులకు అవగాహన
- విశాఖ తూర్పు రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్

విశాఖపట్నం, మే 28 (నిఘా న్యూస్): పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని విశాఖ తూర్పు రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విశాఖ తూర్పు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు అవసరమైన సదుపాయాలు, వివిధ బృందాలు ఏర్పాటు, చేయవలసిన విధులకు సంబంధించి అధికారులకు అవగాహన కల్పించి , సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు. జూన్ 4న ఉదయం 8 గంటలకు ఆంధ్రా యూనివర్సిటీ న్యూ క్లాస్ రూమ్ కాంప్లెక్స్ మొదటి అంతస్తు నందు తూర్పు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని , ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందన్నారు. కంట్రోల్ యూనిట్‌లో నమోదైన మొత్తం ఓట్లు ఫారం 17సీలో నమోదైన ఓట్లను ట్యాలీ చేసుకొని రిజల్ట్ బటన్ ప్రెస్ చేయాలని, కౌంటింగ్ ఏజెంట్లకు ఫలితాలు చూపించి వాటిని నిర్దేశించిన నమూనాలో నమోదు చేయాలని, 14 టేబుల్స్ వద్ద కౌంటింగ్ పూర్తయిన తర్వాత, ఆ రౌండ్ వివరాలు రిటర్నింగ్ అధికారి వెల్లడించిన తర్వాత మాత్రమే తదుపరి రౌండ్ కౌంటింగ్ ప్రారంభించాలని ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కు నాలుగు టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంట్రోల్ యూనిట్ల ఓట్ల లెకింపు పూర్తయిన తర్వాత వీవీ ప్యాట్ల లెకింపు ప్రారంభమవుతుందని, వీవీ ప్యాట్ల ఓట్ల లెకింపు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేయాలని జాయింట్ కలెక్టర్ పేరొన్నారు. కౌంటింగ్ నిర్వహించే సమయంలో అధికారులు, సిబ్బంది నిబంధనలను గుర్తించుకోవాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని, కౌంటింగ్ హాల్‌లో అధికారులు, సిబ్బంది ప్రశాంతంగా వ్యవహరించా లన్నారు. ఎటువంటి సందర్భం ఎదురైనప్పటికీ లెకింపు ప్రక్రియ పకడ్బందీగా నమోదయ్యేలా చూసుకోవాలని, గందరగోళానికి గురి కావద్దన్నారు. అధికారులు కౌంటింగ్ ప్రక్రియలో ఓటు నమోదు వివిరాలకు సంబంధించి గోప్యత పాటించాలని సూచించారు. వీవీ ప్యాట్ స్లిప్పుల లెకింపు అప్రమత్తంగా చేయాలని, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆ స్లిప్పులను బ్లాక్ కవర్‌లలో భద్రపర్చి సీల్ చేయాలని, ఈ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని ప్రక్రియ మొత్తం వీడియోగ్రఫీ చేయాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. కేంద్రాల్లో అనధికార వ్యక్తులు అనుమతించబడరని, ప్రతీ ఒక్కరు ఐడెంటిటీ కార్డు ధరించాలని అన్నారు. పోటీ అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది అందరు కౌంటింగ్ హాల్ వద్దకు సకాలంలోకి చేరుకోవాలని తెలిపారు. ఆర్వో అనుమతి లేకుండా ఏ ఒక్కరూ బయటికి వెళ్లకూడదని పేర్కొన్నారు. ఏజెంట్లు వారికి కేటాయించిన టేబుల్ వద్ద మాత్రమే ఉండాలని అధికారులు గమనించాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరికీ సెల్ ఫోన్ అనుమతి లేదని కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన తనిఖీ నిర్వహించి మాత్రమే లోనికి అనుమతి జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సహాయక రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్ వైజర్లు, సహాయకులు, మైక్రో అబ్జర్వర్లు, ట్యాబ్యులేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా అన్నదానం

మధిర, మే 28 (నిఘా న్యూస్): ఎన్టీఆర్ గొప్ప మహనీయుడు అని కీర్తించారు తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహన కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు.మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలు ఆ పార్టీ మధిర పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్ ని కట్ చేసి తెలుగుదేశం శ్రేణులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా శేఖర్ బాబు మాట్లాడుతూ, తెలుగు ప్రజలకే కాదు భారత ప్రజల హృదయాల్లోనూ ఎన్టీఆర్ చోటుసంపాదించుకున్నారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ జీవన శైలి ప్రపంచానీకే ఆదర్శం అని, ఆయన ప్రజల కోసం,సమాజం కోసం, వ్యవస్థ కోసం జీవించారని పేర్కొన్నారు. మచ్చలేని జీవితం గడిపిన మహనీయుడు అని కొనియాడారు.ఆంధ్రప్రదేశ్లో కూటమిదే అధికారమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మదర్ తెరిసా సేవాసదనం, ఆదరణ ఫౌండేషన్, ఆర్.కె ఫౌండేషన్‌లో వృద్ధులు,వికలాంగులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆశ్రమాల్లో ఉన్న వృద్ధులు వికలాంగులు టిడిపి శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మధిర రూరల్ మండల అధ్యక్షుడు మారేడు పుల్లారావు,14వ వార్డు కౌన్సిలర్ వంకాయల పాటి వెంకట నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు రంగాల రామకోటి, రాష్ట్ర తెలుగు యువత బాధ్యులు ఎలమంచిలి శివ, సీనియర్ నాయకులు గడ్డం రమేష్, మేడ వెంకటేశ్వరావు, చావా శివాజీ, మొలకలపల్లి వినయ్, చెన్నాం స్వామి, గడ్డం మల్లికార్జునరావు, దేవబత్తిని వెంకట్, వీరవల్లి కోటేశ్వరరావు, పాశం రామనాథం, బోనాలు ప్రసాదు, వాసిరెడ్డి ఈశ్వరరావు, గూడల్లి నాగయ్య, చేకూరి రవి, స్థిరపంగి ఆశీర్వాదం, గద్దల నరసింహారావు, చట్టు వెంకటేశ్వర్లు, వేల్పుల కొండ, వినుకొండ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

బసవతారకం ఆసుపత్రిలో బాలకృష్ణ నివాళి

హైదరాబాద్, మే 28 (నిఘా న్యూస్): నటసార్వభౌమ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా మంగళవారం హైదరాబాద్ బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ లో జరిగిన వేడుకల్లో హాస్పిటల్ ట్రస్ట్ చైర్మన్ నందమూరి బాలకృష్ణతో కలిసి ట్రస్ట్ మెంబర్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లోని చిన్న పిల్లల వార్డుల్లో పండ్లు పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల వారికి రెండు రూపాయలకే కిలో బియ్యం ఇవ్వడం తో పాటు జనతా వస్త్రాలు, పక్కా గృహాలు నిర్మించి పేదలకు ఇచ్చారని గుర్తు చేశారు. ఆ రోజు ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు అండగా ఉండేందుకు బసవతారకం హాస్పిటల్ స్థాపించి వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను నందమూరి బాలకృష్ణ కొనసాగిస్తూ ఆపదలో ఉన్న వారికి నేను ఉన్నాను అంటూ అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఆయన స్ఫూర్తి తోనే రాజకీయాల్లోకి వచ్చిన తాను పార్లమెంట్ లో 15వ లోక్ సభలో పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఉన్న సమయంలోనే ఎన్టీఆర్ విగ్రహ%శీ% ఏర్పాటు తన నేతృత్వంలోనే జరగడం తనకు గర్వకారణంగా ఉందని అన్నారు. కార్యక్రమం లో జె.ఎస్.ఆర్ ప్రసాద్, సీఈఓ డా.కే.కృష్ణయ్య, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి.సుబ్రమణేశ్వరరావు, సునీల్ టాండన్, డాక్టర్ ఫణి కోటేశ్వరరావు, డాక్టర్ కల్పనా రఘునాథ్, సహ మెడికల్, నాన్ మెడికల్ సిబ్బంది, హెచ్ ఓడి లు పాల్గొన్నారు.

వానాకాలంలో..

ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

జిల్లా మలేరియా నివారణ వైద్య ఆరోగ్య అధికారి డా.రవీందర్ యాదవ్

వికారాబాద్, మే 28 (నిఘా న్యూస్): పది రోజుల్లో వానాకాలం ప్రారంభ మవుతుంది. వర్షాలు విరివిగా కురుస్తాయి. ఈ సమయంలో ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలు రోగాల బారిన పడకుండా ప్రజల ఆరోగ్యం ను అనుసరించి అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ ఆరోగ్య సిబ్బందికి సూచించారు. వర్షాకాలంలో నీటి నిలువలు పెరుగుతాయి. దోమలు వృద్ధి చెందుతాయని అన్నారు. దోమలు కుట్టడం వలన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, బోదకాల వ్యాధులు సంక్రమిస్తాయి కావున. ప్రజలు దోమ కాటుకు గురికాకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వెల్లడించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా మలేరియా నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయిబాబా ఆధ్వర్యంలో సబ్ యూనిట్ అధికారులు, ఆరోగ్య సహాయకులతో, ల్యాబ్ టెక్నీషియన్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జూన్ నెల ఒకటో తేదీ నుండి ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి, ఇంటింటికి సందర్శించి ఫీవర్ సర్వే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, బోదకాల వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే రక్త నమూనాలను సేకరించి, సేకరించిన రక్త నమూనాలను జిల్లా టీ హబ్ కేంద్రానికి పంపించి సకాలంలో వైద్య పరీక్షల ప్రక్రియ జరిగే విధంగా ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. డెంగ్యూ వ్యాధి నిర్ధారణ అయిన వారి గ్రామంలోని ఇంటి చుట్టూ ఉండే 50 ఇళ్ల కుటుంబ సభ్యుల రక్త నమూనాలను సేకరించి జిల్లా కేంద్రంలోని టీ హబ్ కు పంపించాలని సూచించారు. సంబంధిత అధికారులు పట్టణ, మండల కేంద్రాలలో, గ్రామపంచాయతీ కార్యాలయాలకు పర్యటించి వివిధ స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించి వర్షాకాలంలో దోమ కాటు వలన సంక్రమించే వ్యాధుల బారిన పడకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన కల్పించాలని వెల్లడించారు. నీటి నిల్వలు లేకుండా చూడడం, నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి వేరే నీరు నింపాలని పేర్కొన్నారు. రహదారి ప్రక్కన నీటి నిల్వలు ఉండకుండా అధికారులు చూసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు పనికిరాని పాత్రలను ఇండ్లలో పెట్టుకోకుండా చూసుకోవాలన్నారు. కొబ్బరి చిప్పలు, పనికిరాని టైర్లు, పనికిరాని సామాగ్రి ఇళ్లలో ఉండకుండా చూసుకోవాలన్నారు.మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యాలయ సిబ్బంది అప్రమత్తమై ఇప్పటినుండే దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈనెల 30వ తారీఖున పౌర హక్కుల దినోత్సవం శ్రీరాం పూర్ మండలంలోని ఎదులా పూరు గ్రామంలో జరగనున్నట్లు తహసిల్దార్ జావేద్ భాష తెలిపారు. ఈ కార్యక్రమానికి కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జాహీద్ పాషాతో పాటు సిబ్బంది గ్రామ ప్రజలందరూ అందరూ పాల్గొని సహకరించ గలరని సూచించారు.

-పెద్ద పల్లి, మే 28 (నిఘా న్యూస్):

ఘనంగా నందమూరి జయంతి వేడుకలు

మేడ్చల్, మే 28 (నిఘా న్యూస్): తెలుగోడి సత్తాను దేశములో వెలుగెత్తి చాటి చెప్పాలని ఎన్టీఆర్ అభిమానులు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు, వివిధ పార్టి నేతలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమానులు పార్టీల నాయకులు మేడ్చల్ లోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర కు వచ్చి శద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు సుధాకర్ గౌడ్, వాసు వర్మ, మల్లేష్ గౌడ్, సత్యనారాయణ, శేఖర్ బీజేపీ మున్సిపల్ ప్రధానకార్యదర్శి జాకట ప్రేమ్ దాస్ ఈశ్వర్, విష్ణు తదితరులు నివాళులర్పించారు.

పేదలకు నిత్యావసర వస్తువులు

కారేపల్లి, మే 28 (నిఘా న్యూస్): సింగరేణి మండలం కారేపల్లి గ్రామంలో భరత్ నగర్ కాలనీకి చెందిన నిరుపేద కుటుంబాలకు మాజీ వార్డు సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ మంగళవారం వారి కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవకు అంకిత భావంతో నిత్యవసర సరుకులు అందించడం జరిగిందని అన్నారు. వేసవి కాలంలో కుటుంబాల పోషణ భారంగా ఉండడంతో అవసరాల నిమిత్తం నిత్యవసర సరుకులు అందించడం జరిగిందని అన్నారు. ప్రజా అవసరాలను గుర్తిస్తూ కుటుంబం ఆర్థిక పరిస్థితి భారంగా ఉన్న కుటుంబాలను గుర్తించి కాలనీవాసుల సమక్షంలో నిత్యవసర సరుకులు అందించడం జరిగిందన్నారు. వయోవృద్ధులకు అందించడంతో గౌస్ దీన్ని ఆశిస్తూ మా కుటుంబంలో పెద్ద కొడుకుగా మా అవసరాలను గుర్తించి అందించినందుకు వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎండి ఖలీలుల్లా ఖాన్, సోమందుల నాగరాజు, మైప పేరయ్య, సద్దాం హుస్సేన్, అబ్దుల్లా వహేబ్ బ్, కృష్ణ, ఫిరోజ్, సోను, ముస్తత్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకులు జగ్యా మృతి

కారేపల్లి, మే 28 (నిఘా న్యూస్): కారేపల్లి మండలం గాదెపాడుకు చెందిన సీపీఎం సీనియర్ నాయకులు, మత్స్యసహకార సంఘం మాజీ అధ్యక్షులు భూక్యా జగ్యా సోమవారం రాత్రి మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అయన పరిస్థితి విషమించి మృతి చెందారు. భార్య కాంతి, కుమారులు ప్రసాద్, సురేష్‌లు ఉన్నారు. జగ్యా మృతి విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రంలు గాదెపాడులో ఉన్న జగ్యా మృతదేహంపై సీపీఎం పతాకాన్ని ఉంచి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని ఒడి దుడుకులు వచ్చినా పార్టీపై విశ్వాసంతో పని చేసిన నిఖార్సైన నాయకుడు జగ్యా అని కొనియాడారు. ఆయన మృతి కుటుంబానికే కాక పార్టీ కి తీరని లోటన్నారు. జగ్యాకు నివాళ్లు ఆర్పించిన వారిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు రమణ, మండల కార్యదర్శి కే.నరేంద్ర, ఎంపీటీసీ భూక్యా సోనా జామ్లా, సర్పంచ్ కేలోత్ స్వప్న సూర్యకుమార్, సోసైటీ డ్రైరక్టర్ కొత్తూరి రామారావు, సీపీఎం నాయకులు వజ్జా రామారావు, కే.ఉమావతి, ఎండీ.ఇస్మాయిల్, కరపటి సీతారాములు, వల్లభినేని మురళి, భూక్యా లక్ష్మణ్, గ్రామ పెద్దలు జంపాల వెంకటేశ్వర్లు, వేముల రామ్మూర్తి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి

తిరుపతి, మే 28 (నిఘా న్యూస్): స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదిన సందర్భంగా తిరుపతి తెలుగుదేశం పార్టీ నాయకులు కంకణాల రజనీకాంత్ నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టే సంబరాలు జరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 101వ జయంతి సందర్భంగా 11వ డివిజన్ పెద్దకాపు లేవట్లో యూనిట్ ఇంచార్జ్ కంకణాల రజనీకాంత్ నాయుడు ఆధ్వర్యంలో అన్నకి నివాళు లర్పిస్తూ అలాగే కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. తెలుగుదేశం పార్టీ నాయకులు కంకణాల రజనీకాంత్ నాయుడు తెలిపారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ ఆర్‌సిమునికృష్ణ, దొడ్డారెడ్డి రామకృష్ణారెడ్డి, ఈతమాకుల హేమంత్ యాదవ్, జలబోతు చంద్రశేఖర్ రెడ్డి, జనార్ధన్, చింతా భరణి యాదవ్, దొండారెడ్డి ప్రకాశ్ రెడ్డి, వడ్లమూడి దినేష్, రాయపాటి రెడ్డప్ప రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతలపై కేసులు పెట్టించిన చెవిరెడ్డి

కేసుతో సంబంధం లేని వారి పేర్లు ఎత్తివేయాలి

తిరుపతి ఎస్పీకి విజ్ఞప్తి చేసిన పులివర్తి నాని

చంద్రగిరి, మే 28 (నిఘా న్యూస్): ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుట్రలో భాగంగా కేసులో సంబంధం లేని 36 మంది టీడీపీ ముఖ్య నేతలపై కేసులు నమోదు చేయించారని చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. మంగళవారం తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ హర్షవర్ధన్ ను కలిశారు. తిరుమల నగర్ కు చెందిన వైసీపీ నేత రాజీవ్ ఫిర్యాదు తో 26వ తేది 36 మందిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన స్థలంలో లేని, కేసుతో సంబంధం లేని తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలందరిపై 307 సెక్షన్ల కింద కేసులు నమోదు చేయించడం దుర్మార్గమన్నారు. తప్పు చేస్తే ఎవరికైనా శిక్ష పడాల్సిందేనని, అయితే ఘర్షణ సందర్భంగా లభించిన వీడియో ఫుటేజ్ లో లేని వారిని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రోద్బలంతో కేసులో ఇరికించారని మండిపడ్డారు. పలు ఎస్పీ హర్షవర్ధన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఆయన సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. వీడియో ఫుటేజ్ ను పరిశీలించి తగిన న్యాయం చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారని పులివర్తి నాని తెలిపారు.

ఎన్టీఆర్ జయంతి.. సందర్భంగా కేక్ కట్ చేసిన కంకణాల

తిరుపతి, మే 28 (నిఘా న్యూస్): స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు జన్మదిన సందర్భంగా తిరుపతి తెలుగుదేశం పార్టీ నాయకులు కంకణాల రజనీకాంత్ నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టే సంబరాలు జరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 101వ జయంతి సందర్భంగా 11వ డివిజన్ పెద్దకాపు లేవట్లో యూనిట్ ఇంచార్జ్ కంకణాల రజనీకాంత్ నాయుడు ఆధ్వర్యంలో అన్నకి నివాళులర్పిస్తూ అలాగే కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది తెలుగుదేశం పార్టీ నాయకులు కంకణాల రజనీకాంత్ నాయుడు తెలిపారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, దొడ్డారెడ్డి రామకృష్ణారెడ్డి, ఈతమాకుల హేమంత్ యాదవ్, జలబోతు చంద్రశేఖర్ రెడ్డి, జనార్ధన్, చింతా భరణి యాదవ్, దొండారెడ్డి ప్రకాశ్ రెడ్డి, వడ్లమూడి దినేష్, రాయపాటి రెడ్డప్ప రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తెలుగుజాతికి స్ఫూర్తి ప్రదాత ఎన్టీఆర్

పెద్దపల్లి, మే 28 (నిఘా న్యూస్): ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ టిడిపి నేతలు ఆయన సేవలను స్మరించుకున్నారు. క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనే ఒక సామాన్య రైతు బిడ్డ అయిన తారక రాముడిని మహా నాయకునిగా తీర్చిదిద్దాయి. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని త్రికరణ శుద్ధిగా నమ్మిన ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటి సారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపారు. సంక్షేమంతో పాటే అభివృద్ధికి, పాలనా సంస్కరణలకు కూడా బాటలు వేశారు. ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు అని చాటి చెప్పారు. ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పనిచేసిన ఎన్టీఆర్ అన్ని వర్గాల ప్రజల ఆత్మబంధువు అయ్యారు. పేదరికం లేని రాష్ట్రం కోసం, తెలుగు జాతి వైభవం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం జయంతి సందర్భంగా ప్రతి అడుగూ ప్రజల కోసం అనే సంకల్పం తీసుకుందాం.

ప్రజల్లో రాజకీయ చైతన్యం తెచ్చిన ఎన్టీఆర్

టిడిపి బీసీ నాయకులు జగన్నాథం

తిరుపతి, మే 28 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో రాజ్యాంగం ప్రకారం ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు రాజకీయంను తెలియజేసి న గొప్ప మహానాయకుడు నందమూరి తారక రామారావు రాజ్యాంగ ప్రక్షాళన చేశారని పతాంజలి యోగా గురువులు ప్రభాకర్,చంద్ర మౌళి లుఅన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న టిడిపి బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 101 వ జయంతి ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు జగన్నాధం మాట్లాడుతూ. బీసీలు పెరగడానికి కారణం తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని, రాష్ట్ర ప్రజలకు ప్రతి ఒక్కరికి కూడా అందించాలన్నది అన్ననినాధమని రాష్ట్ర ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, అలాగే పేద ప్రజలకు గుడ్లలు అందించారని అలాగే తిరుమలలో రోజుకు 30 వేల మంది భక్తులు వస్తున్న సమయంలో వారికి ఇబ్బంది కలగకుండా తిరుమలలో అన్నదాన క్యాంటీన్ ఏర్పాటు చేసినది అలాగే కళ్యాణకట్ట భక్తుల సౌకర్యార్థం చేసిన గొప్ప వ్యక్తి అన్నరామారావు అని అలాగే తిరుపతి సిమ్స్ హాస్పిటల్, బర్డ్ హాస్పిటల్, బస్టాండు, అలిపిరి వరకు బైపాస్ రోడ్డు అలాగే తిరుపతి రూపురేఖలను మార్చిన రామారావు అని రాష్ట్రా ప్రజలందరికీ అన్నాన్ని పిలిపించుకున్న గొప్ప మహోన్నత వ్యక్తి ఆయన ఆశయాలను ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ సిద్ధాంతాలను నేటికీ ప్రజలలోకి తీసుకొస్తున్నారని జయంతి సందర్భంగా రామారావు చిత్రపటానికి పండ్లు బిస్కెట్లు పెట్టి జన్మదిన శుభాకాంక్షలు బీసీ నాయకులు జగన్నాథం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు రాజకీయాలు అంటే తెలియజేసిన వ్యక్తి రామారావు, అంతకు ముందు రాష్ట్ర ప్రజల పరిస్థితి ఓటు వేశారా వచ్చి భోంచేసుకుని వెళ్ళమనేవారు. అంటే ఆ రోజుల్లో అన్నానికి అంత ఇబ్బందులు పడుతున్నారని దీనిని రాజకీయ నాయకులు పడుకునే వారిని రామారావు రాజకీయ ప్రవేశం చేసినప్పుడు నుంచి ప్రజలను నేటి మార్కులు వచ్చిందని తెలుగు జాతి గొప్పతనాన్ని దేశమంతా తెలిసేలా చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పతాంజలి యోగ గురువులు ప్రభాకర్, చంద్ర మౌళి, తేజశ్రీ, షణ్ముఖ ప్రియ, రోహిత్, టిడిపి నాయకులు రామారావు, సుబ్బు, ఆర్టిస్ట్ చంద్ర, యువరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వండి

నిరుద్యోగ ఉద్యమ కళాకారుడు కూచిమల్ల కుమార్

వలిగొండ, మే 28 (నిఘా న్యూస్): వలిగొండ మండలం కేంద్రంలో తెలంగాణ నిరుద్యోగ ఉద్యమ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని నిరుద్యోగ ఉద్యమ కళాకారుడు కూచిమల్ల కుమార్ మంగళవారం విలేకరుల సమావేశంలో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం భుజాన గొంగడేసి కాళ్లకు గజ్జ కట్టి ధూంధాం కార్యక్రమాలు ఎన్నో చేశామని గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో ప్రతిరోజు మా గళంతోనే ధూంధాం కార్యక్రమాలు మొదలు అయ్యేవని, మా కళాకారుల ఆట పాటలతో ఉద్యమానికి ఊపిరి పోశామని అన్నారు. తెలంగాణ ఉద్యమ మలిదశ సమయంలో కూలీ పనులు చేసుకుని జీవనం గడిపే మేము పనులు మాని ఉద్యమంలో పాల్గొంటే మా కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన కళాకారులను పక్కనపెట్టి ఉద్యమానికి సంబంధం లేని వాళ్ళు మేము ఉద్యమ కారులమని గొప్పలు చెప్పుకుంటున్నారని, అలా చెప్పుకునే వాళు ృ తెలంగాణ ఉద్యమంలో ఎప్పుడు, ఎక్కడ పాల్గొన్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మేము చేసిన త్యాగాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి కళాకారుల ఉద్యోగ ప్రకటన చేసి నిజమైన కళాకారులను గుర్తించి ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

అశ్వరావుపేట..

రవాణా శాఖ చెక్ పోస్ట్ పై ఏసీబీ దాడులు

అశ్వరావుపేట, మే 28 (నిఘా న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట లోని అంతర్ రాష్ట్ర రవాణా చెక్ పోస్టుపై ఏసీబీ ఆకస్మిక దాడులు నిర్వహించారు. లారీ డ్రైవర్ల లాగా మెడలో కండువాలు వేసుకున్న చెక్ పోస్ట్ లోకి ప్రవేశించి ఏసీబీ అధికారులు చెక్ పోస్ట్ లో సోదాలు చేపట్టారు. ఖమ్మం ఏసీబీ డిఎస్పి వై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏసీబీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం అశ్వారావుపేట అంతర్రాష్ట్ర రవాణా శాఖ చెక్ పోస్ట్ పై నిర్వహించిన సోదాలలో చెక్ పోస్ట్ సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. వాహనాల ఉండే టైర్లను బట్టి రేట్లను ఫిక్స్ చేసి.. 22 చక్రాల వాహనానికి రూ.800, 16 చక్రాల వాహనానికి రూ400, 12 చక్రాల వాహనానికి రూ.200 చొప్పున పాసింగ్ ఫీజ్ పేరిట అనధికార వసూళ్లకు పాల్పడుతున్నారు. పత్రాలు సక్రమంగా ఉన్న పాసింగ్ ఫీజు చెల్లించాల్సిందేనని ప్రైవేటుగా ఏర్పాటు చేసుకున్న వ్యక్తుల ద్వారా వసూళ్లు చేస్తున్నట్టు గుర్తించారు. సోదాలలో రికార్డుల లెక్కల్లో లేని రూ.35 వేల అనధికార నగదును స్వాధీనం చేసుకున్నారు. చెక్ పోస్ట్ లో పనిచేస్తున్న ప్రైవేటు వ్యక్తుల నుంచి మరో రూ.20 వేలు స్వాధీనం చేసుకున్నారు. చెక్ పోస్ట్ లో హుండీలాగా ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ డబ్బాలో వాహనదారులు పాసింగ్ ఫీజుని వేసేలా ఏర్పాటు చేశారు. వాహనదారులు తమ టైర్లను బట్టి విధించిన రేటు ప్రకారం.. ఆ ప్లాస్టిక్ డబ్బాలో నగదును వేసి వెళ్లడాన్ని ఏసీబీ అధికారులు రికార్డు చేశారు. ఆ విధంగా వచ్చిన రూ.7 వేలను సైతం స్వాధీనం చేసుకున్నారు. చెక్ పోస్ట్ డ్యూటీలో ఉన్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జనార్ధన్ రెడ్డి యూనిఫామ్ ధరించకుండా మఫ్టిలో ఉండి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ప్రభుత్వ కార్యాలయంలో హుండీలాగా ఏర్పాటుచేసి లంచాలను తీసుకోవడం నేరంగా పరిగణించి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. ఎంవీఐ జనార్ధన్ రెడ్డి తోపాటు మరో ఏడుగురు ప్రైవేట్ వ్యక్తులపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు. ఈ దాడులలో ఏసీబీ ఎస్పైలు సునీల్, శేఖర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

పద్మవల్లిపురంలో గంగమ్మ సల్ల

తిరుపతి రూరల్, మే 28 (నిఘా న్యూస్): పద్మవల్లిపురం గ్రామంలో నడివీధి గంగమ్మకు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మహిళలందరూ కలిసి గంగమ్మకు సళ్ళ కార్యక్రమం నిర్వహించారు, తిరుపతి నుంచి రాయల్ చెరువు మార్గంలో గల గంగిరెడ్డిపల్లి పంచాయతీ పద్మావళిపురం గ్రామంలో ని ప్రజలు నడివీధి గంగమ్మకు సల్ల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పలువురు మాట్లాడుతూ మనఊరు గ్రామ దేవత గంగమ్మకు అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం భక్తిశ్రద్ధలతో ఊరు నడివీది గంగమ్మ ముందు సల్ల అంబిలిని పెద్ద పెద్ద పాత్రలలో పోసి అమ్మవారిని శాంతింప చేసి తద్వారా గ్రామ ప్రజలను చల్లంగా చూడాలని మొక్కుకుని అమ్మవారి తీర్థప్రసాదాలను వూరు ప్రజలందరూ స్వీకరిస్తున్నారని ఇలాంటి పండుగలు నేడు చాలా పల్లెల్లో జరుపుకోవడం లేదని కానీ ఇలాంటి ఆచారాలు పండగలు ప్రజలలో భక్తి భావాన్ని నింపుతూ తద్వారా ప్రజలు ఆధ్యాత్మికతతో సత్ప్రవర్తనలో ఐకమత్యంతో నడుచుకోవడానికి ఇలాంటి పండుగలు జరుపుకోవాలని అలాగే ప్రతి పల్లెలోనూ ఐకమత్యంగా ఉండాలంటే ఇలాంటి కార్యక్రమాలు జరుపుతూ ప్రజల తప్పులను పెద్దలు సర్దుతూ ఒక పద్ధతిగా పల్లె ప్రజలను ఒకే కుటుంబంలో చేస్తుందని అలాంటి భవన్ లో ఇలాంటి సందర్భాలలో కలిగి అందరూ ఐకమత్యంతో ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

వేసవి శిబిరంలో పండ్లు గుడ్లు పంపిణీ

వలిగొండ, మే 28 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ వలిగొండ హై స్కూల్ క్రీడా మైదానంలో ప్రభుత్వం చేపట్టిన వేసవి కాల శిక్షణ తరగతులకు ప్రతిరోజు లాగే మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం దాత తుర్కపల్లి ఎంపీటీసీ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి గుడ్లు బిస్కెట్లు విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ వేసవి కాల శిక్షణ తరగతులకు ప్రతిరోజు ఉదయం క్రీడా మైదానంలో ఆటలు నేర్పించే ఇన్చార్జులు చెప్పే విధంగా ఉండవలెనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ వాకర్స్ అసోసియేషన్స్ సభ్యులు బచ్చు శ్రీనివాస్ పోలేపాక బిక్షపతి నాగేల్లి వలి, మైసోల్ల శ్రీకాంత్, ఎడవెల్లి అనిల్, తవుటం రమేష్, పల్లెర్ల నరేష్, దంతూరి వెంకటేష్ వేసవి కాల శిక్షణ తరగతులకు ఇన్చార్జులు ఎక్కలదేవి మల్లేశ్ చండి ప్రసాద్ స్వామి రాజ్ పోలెపాక సాయి కుమార్ వాకర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బైరాగి పట్టడం వద్ద ఎన్టీఆర్ జయంతి

తిరుపతి, మే 28 (నిఘా న్యూస్): స్థానిక బైరాగి పట్టడం వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ ఇంటి వద్ద మంగళవారం 101వ దివంగత ఎన్టీ రామారావు జయంతి టీటీడీ బోర్డు మాజీ సభ్యులు ఎన్టీఆర్ రాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలేసి ఘనంగా ఎన్టీఆర్ జయంతిని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ, కార్పొరేటర్ ఆర్.సి.మునికృష్ణ,వార్డ్ అధ్యక్షులు రాము, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ఎన్టీఆర్ ఆసియా సాధన కోసం కలిసి పని చేద్దామని తెలియజేశారు. పేదల సంక్షేమం కోసం అభివృద్ధి వికేంద్రీకరణతో ఎన్టీఆర్ మనందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఎన్టీఆర్ ని స్వార్థ ప్రజాసేవ స్ఫూర్తి అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ అటు సినీ రంగంలో రాజకీయ రంగంలో ఎనలేని సేవలు చేసి వ్యక్తి అని గుర్తు చేశారు. తిరుపతి నగరంలో మహిళ యూనివర్సిటీ, సిమ్స్, బర్డ్స్, తిరుమలలో అన్నదానం లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. అదేవిధంగా పేద ప్రజల కోసం రెండు రూపాయలు పథకం చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం మనమందరం ఒక సైనికులాగా నడుం బిగిద్దాం అన్నారు.

మణికొండ ఆర్టిఓ కార్యాలయంపై ఏసీబీ రైడ్స్

అధికారులవద్ద పలు పత్రాలు గుర్తించిన అనీషా

అంతా ఏజెంట్లదే హవా

రాజేంద్రనగర్, మే 28 (నిఘా న్యూస్): రంగారెడ్డి జిల్లా మణికొండ ఆర్టిఓ కార్యాలయం పై అవినీతి నిరోధక శాఖ అధికారుల ఆకస్మిక దాడులు.ఉదయం నుండి సాయంత్రం వరకు కార్యాలయంలో కొనసాగిన సోదాలు. ఆర్టిఏ అధికారుల వద్ద పలు అక్రమ రికార్డులను పరిశీలించి లోపాలను గుర్తించారానీ తనిఖీలు నిర్వహించే సమయంలో కార్యాలయంలో 15 మంది ఏజెంట్లను గూర్తించి అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఆ శాఖ ఉద్యోగుల పనితీరుపై కూడా నివేదికను తయారు చేయనున్నట్టు అధికారులు వెల్లడించారు. కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు అధికారులు ఏజెంట్ల పాత్రలపై సమగ్ర నివేదిక తయారు చేసినట్టు కార్యాలయంలోని సిబ్బంది వద్ద పలు పత్రాలు లభించాయని ఈ నివేదికను ఏసీబీ ఉన్నతాధికారులను పంపించి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు అనీషా అధికారులు తెలిపారు. అంతా ఏజెంట్లతో కుమ్మక్కై వ్యవహార నడిపిస్తున్నట్లు అధికారుల తీరు చూస్తుంటే అర్థమవుతుంది.

అందులకు ఫ్రూట్స్ బిస్కెట్లు చాక్లెట్లు అందజేశారు.

ఘనంగా నందమూరి తారకరామారావు 101వ జయంతి

బిసి నాయకులు జగన్నాథం మిత్ర బృందం

తిరుపతి, మే 28 (నిఘా న్యూస్): చలనచిత్ర మహానుభావుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 101 వ జన్మదిన సందర్భంగా బీసీ సాధికారికమిటి రాష్ట్ర సభ్యులు జగన్నాథం ఆధ్వర్యంలో టిడిపి తిరుపతి ఇన్ చార్జీ, మన్నూరు సుగుణమ్మ, మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్, వారిచే అందులకు ఫ్రూట్స్ బిస్కెట్లు చాక్లెట్లు పంచిపెట్టారు. తిరుపతిలోని శివ జ్యోతి నగర్ లో గల అందుల పాఠశాలలో మంగళవారం నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా బిసి నాయకులు జగన్నాథం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే రామా రావు చిత్ర పటానికి పూమాల వేసి పండ్లు ఫలహారాలు పెట్టు ఘన నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సినిమా రంగంలో మహానటుడిగా పేరు తెచ్చు కున్నారు. సాక్షాత్తు శ్రీకృష్ణ పరమతులే దిగివచ్చినట్టుగా ఉంటుంది అలాగే పౌరాణిక చిత్రాలలో కళకు ప్రాణం పోసి తెలుగు జాతి గొప్పదనం దేశం నలుమూలల చాటేలా చేశారని రాజకీయా లలో పెదలకోసం అలాగే తప్ప సభలలో మహిళలకు సముచిత స్థానం ను మధ్యాహ్నం ను అనుసరించి పథకాలను ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి రామారావు అని కొనియా అంటారు. అనంతరం అందులకు ఫ్రూట్స్ బిస్కెట్లు చాక్లెట్లు పెంచడం జరిగింది ఈ కార్యక్రమంలో తిరుపతి ఇన్ చార్జీ, ఎక్స్ ఎమ్మెల్యే సుగుణమ్మ మ దంపూరి భాస్కర్ యాదవ్, పుంగనూరు ఎక్స్ ఎమ్మెల్యే బుగ్గిడి గోపాల్, పాటకం వెంకటేష్ పుష్పావతి, అంబుర్ సింధుజ, ఆముదాల తులసి, రామారావు, సుబ్బు, తేజశ్రీ, మురళి మరియు జగన్నాథం మిత్ర బృందం ఈ కార్యక్రమం జరిపించారు.

ప్రైవేటుకు... 108అంబులెన్స్‌ల పరుగులు

- కేసును తీసుకొచ్చిన డ్రైవర్లకు ఐదు నుండి 10 వేలు..?
- పేషెంట్లను తప్పుదోవ పట్టిస్తూ నయా దంధా షురూ
- ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోని ఆరోగ్యశాఖ అధికారులు
- 108అంబులెన్స్‌లు ప్రైవేట్ హాస్పిటల్స్‌కు తీసుకుపోతే కఠిన చర్యలు: కలెక్టర్

షాద్‌నగర్, మే 28 (నిఘా న్యూస్): అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడుతూ దూర ప్రాంతాల్లోని ఆసుపత్రులకు తీసుకెళ్లేందుకు వినియోగించే అంబులెన్స్ విషయంలో కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే మొదటగా గుర్తుకు వచ్చేది 108 అంబులెన్స్ లు ఫోన్ చేయగానే వచ్చి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి రోగుల ప్రాణాలను నిలపడంలో ఈ అంబులెన్స్ ల పాత్ర కీలకమైంది. కానీ కొందరు 108 అంబులెన్స్ డ్రైవర్లు నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ ఆస్పత్రులు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన పేషంట్లను దగ్గరలో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్లో వదిలి వెళ్ళిపోతున్నారు అప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా పేషెంట్లు కానీ వారి బంధువులు కానీ త్వరగా నయమై ఈ గండం గడిస్తే చాలు రా బాబు అనే ధోరణిలో ఆలోచిస్తున్నారు. కానీ ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యం వచ్చిన రోగుల వద్ద బిల్లులను ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. కొన్ని సార్లు అయితే వారం పది రోజులు చికిత్స చేసి అందిన కాడికి డబ్బులు దండుకొని ఆ తర్వాత సీరియస్ గా ఉంది హైదరాబాద్ లోని పెద్ద ఆసుపత్రికి తీసుకు పోవాలని చెప్పి పంపిస్తున్నారు. అదృష్టం బాగుండి బయటపడేవారు కొందరైతే, దురదృష్టంతో హైదరాబాద్ తీసుకు పోయే లోగానే మార్గ మధ్యలో చనిపోతున్న సంఘటనలు మనం ఎన్నో చూస్తుంటాం. తరచూ ఇలాంటి సంఘటనలు చూస్తూ కూడా అంబులెన్స్ డ్రైవర్ల ప్రవర్తనలో మార్పు రావడం లేదు ప్రైవేటు హాస్పిటల్ కు మించిన వైద్య పరికరాలు ప్రభుత్వ హాస్పిటల్లో ఉన్న 108 అంబులెన్స్ సిబ్బంది మాత్రం ప్రైవేట్ హాస్పిటల్ కు పేషంట్లతో పరుగులు పెడుతున్నారు. ఎందుకంటే గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకుపోతే వారికి పైసా రాదు. అందుకనే ముందుగానే సమాచారం ఇచ్చి ప్రైవేట్ హాస్పిటల్లో చేర్చి వెళ్లి పోతున్నారు. ఇలా ప్రైవేటు హాస్పిటల్ తీసుకొచ్చిన అంబులెన్స్ సిబ్బందికి 5 నుంచి 10వేల రూపాయలు ఇస్తున్నట్లు మీడియాకు సమాచారం ఉంది. ఏ అంబులెన్స్ అయినా ముందుగా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ వైద్యులు పరిశీలించి చికిత్స అందించిన తర్వాత రోగి గాని ఆయనకు సంబంధించిన బంధువులు ఎవరైనా సదుపాయాలు గాని ట్రీట్మెంట్ గాని నచ్చకపోతే మెరుగైన వైద్య సేవల కోసం ఎక్కడికి వెళ్లాలన్నా ప్రైవేటు అంబులెన్స్ ద్వారా మాత్రమే వెళ్లాల్సి ఉంటుంది. కానీ ఈ డ్రైవర్ల కక్కుర్తికి ఒక్కొక్కసారి పేషెంట్లు బలైపోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా కనీసం పేషెంట్లకు ఆలోచించుకునే సమయం కూడ ఇవ్వకుండా ప్రైవేట్ హాస్పిటల్ కి తెచ్చి పడేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే ప్రభుత్వ హాస్పిటల్లో వేలల్లో ఖర్చయితే ప్రైవేట్ హాస్పిటల్లో లక్షల్లో ఖర్చు చేయాల్సిన పరిస్థితి అన్ని లక్షలు ఖర్చుపెట్టినా కొన్నిసార్లు బ్రతుకుతారన్న భరోసా కూడా ప్రైవేట్ హాస్పిటల్ ఇవ్వలేక పోతున్నాయి. ఈ మొత్తం వ్యవహారం వైద్య ఆరోగ్య శాఖకు తెలియకుండా జరుగుతుందా అంటే సందేహమే. ఎందుకంటే 108 కాల్ చేస్తే ఒక అంబులెన్స్ ఎక్కడికి వెళ్ళింది ఎక్కడ ప్రమాదం జరిగింది ఏ హాస్పిటల్లో అడ్మిట్ చేసింది పక్కా సమాచారం ఉండాలి ఉంటుంది కూడా. మరి ఇదంతా పై అధికారుల దృష్టికి వెళ్లడం లేదా తెలిసినా ఎందుకు మౌనంగా ఉంటున్నారు. మీడియాకు ఉన్న సమాచారం ప్రకారం 108 అంబులెన్స్ లు ఏబీవీ ప్రైవేట్ హాస్పిటల్ కు తరచూ పేషెంట్లను తరలిస్తున్నారన్న సమాచారం ఉంది. ఈ సమాచారం మేరకు శ్రీనివాస్ అనే 108 అంబులెన్స్ డ్రైవర్ %ూ% 07 యు కే 6089 అనే వాహనంలో పేషంట్లను తీసుకొని ఏబీవీ హాస్పిటల్ దగ్గరకు వచ్చాడు. ఎందుకు ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకోకుండా ఇక్కడికి పేషెంట్లు తీసుకువచ్చావని అడిగితే పొంతన లేని సమాధానం చెబుతూ అక్కడి నుంచి వాహనం తీసుకొని వెళ్ళిపోయాడు. ఇదే విషయమై అధికారులను వివరణ అడిగితే అవునా, అలాంటివి మా దృష్టికి రాలేదే అని తీరికగా సమాధానం దాటవేస్తున్నారు.

జిహెచ్ఎంసిలో... ఎస్ఎఫ్ఏల బదిలీకి రంగం సిద్ధం..?

బదిలీలపై సర్వత్రా నిరసన

హైదరాబాద్, మే 28(నిఘా న్యూస్): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్‌లను (ఎస్ఎఫ్ఏ)లను ఒక జోన్ నుంచి మరో జోన్‌కి బదిలీ చేసేందుకు ఆ శాఖ ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. గ్రేటర్‌లోని ఆరు జోన్లలోని 30సర్కిళ్ల పరిధుల్లో విధులు నిర్వహిస్తున్న దాదాపు 600పైగా ఉన్న శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రస్తుతం పని చేస్తున్న జోన్ నుండి మరో జోన్ కు బదిలీ చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు.ప్రస్తుతం జోన్‌లో వారు ఎంత కాలంగా పనిచేస్తున్నారు..? వారిపై ఏమైనా అవినీతి ఆరోపణలు ఉన్నాయా అనే దానిపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి లిస్టు సిద్ధం చేశారు. నాలుగేళ్ల క్రితం జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు ర్యాండమైజేషన్ పద్ధతిలో 946మంది ఎస్ఎఫ్ఏలను బదిలీ చేసి, అందులోంచి మహిళా ఎస్ఎఫ్ఏలను బదిలీలా నుండి మినహాయించారు.ఈ సారి మగ ఎస్ఎఫ్ఏలతో పాటు మహిళా ఎస్ఎఫ్ఏలను కూడా బదిలీ చేసేందుకు అధికారులు లిస్టును ప్రిపేర్ చేసినట్లు తెలిసింది. జూన్ 4వ తేదీ లోక్ సభ ఎన్నికల ఫలితాల తర్వాత ఎస్ఎఫ్ఏలను వేరే జోన్లకు బదిలీ చేనున్నట్లు తెలిసింది.

చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న తమను ఒక జోన్ నుంచి మరో జోన్‌కి బదిలీ చేయడంపై పలువురు ఎస్ఎఫ్ఏలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జిహెచ్ఎంసిలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించే ఎస్ఎఫ్ఏలకు ప్రభుత్వం రూ.15,600 జీతం చెల్లిస్తుంది. గత సంవత్సరాలుగా అంతంత మాత్రం జీతాలతో పనిచేస్తున్న తమను ఇతర జోన్లకు బదిలీ చేస్తే తాము ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఎస్ఎఫ్ఏలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దూరప్రాంతాలకు వెళ్లేందుకు సగం జీతం డబ్బులు ఖర్చవుతాయని, మిగతా జీతంతో కుటుంబాలను ఎలా పోషించాలని ఎస్ఎఫ్ఏలు ప్రశ్నిస్తున్నారు. జీతభత్యాలను పెంచమంటే అధికారులు తమను అన్యాయంగా వేరే జోన్లకు బదిలీ చేయడం ఎంతవరకు సమంజసం అని వారంటున్నారు.

అల్లూరి జిల్లాలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి



పాడేరు, మే 28 (నిఘా న్యూస్) అల్లూరి జిల్లాలో ఇటీవల నిర్వహించిన ప్రత్యేక వైద్య పరీక్షల ద్వారా1,134 మంది కి సికిల్ సెల్ వ్యాధి బారిన పడినట్లు గుర్తించామని డాక్టర్ జమాల్ బాషా మంగళవారం పాడేరులో తెలిపారు. జిల్లావ్యాప్తంగా 3,63, 912 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 12,028 మందికి వ్యాధి లక్షణాలు ఉన్నట్లు గుర్తించామని అయితే వీరిలో 1,134 మందిలో పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు.

ఉప్పల్ లో గంజాయి బ్యాచ్ హల్ చల్

తెలంగాణ జాగృతి నేత ఈగ సంతోష్ తో పాటు పలువురిపై రాడ్లు కర్రలతో దాడి

ఉప్పల్, మే 28 (నిఘా న్యూస్): ఉప్పల్ శాంతి నగర్ లో గంజాయి ముఠా హల్చల్ చేసింది క్రికెట్ ఆటలో యువకుడిపై బ్యాట్ తో దాడి చేశారు.ఈ వ్యవహారంపై అడిగేందుకు వెళ్లిన తెరాస నాయకుడు ఈగ సంతోష్ తో పాటు మరో ఏడుగురి పై రాడ్లు కర్రలతో తీవ్రంగా దాడిచేశారు. సంఘటన స్థలానికి వెళ్లిన పోలీసులను సైతం తరిమిన గంజాయి బ్యాచ్.

పోస్ట్ మాస్టర్‌కు జైలు శిక్ష

పది వేల జరిమానా విధించిన రామన్నపేట కోర్టు జడ్జి చందన

అడ్డగూడూరు, మే28 (నిఘా న్యూస్): అడ్డగూడూరు మండలం రాపాక గ్రామంలో 2018 వ సంవత్సరంలో శ్రీపతి బిక్షపతి పోస్టుమాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఉపాధి హామీ డబ్బులు తన సొంతానికి వాడుకున్నాడని అతనిపైన సి ఆర్ నెంబర్ . 16/2018 యూఎస్ 409,420 ఐపిసి సెక్షన్ల కింద కేసు నమోదు అయింది. అట్టి కేసులో మంగళవారం నిందితుని పైన కోర్ట్ నందు నేరం నిరూపణ అయినందున రామన్నపేట కోర్ట్ జడ్జి చందన నిందితునికి 3 సంవత్సరాల జైలు శిక్ష, 10 వేల రూపాయల జరిమానా విధించారు, ఈ కేసును ఇన్వెస్టిగేషన్ చేసిన సమయంలో సబ్ ఇన్స్పెక్టర్ శివ నాగ ప్రసాద్ , పివి అవినాష్, కోర్ట్ పోలీస్ కే.నరేష్, డి .నాగరాజు ఉన్నారు.

ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం

కలెక్టర్ కు వీకర్ సెక్షన్ సొసైటీ ఫిర్యాదు

బోడుప్పల్, మే 28 (నిఘా న్యూస్): బోడుప్పల్ కార్పోరేషన్ దేవేందర్ నగర్ లోని ఓపెన్ జిమ్ వద్ద బోగస్ పట్టాతో ప్రభుత్వస్థలాన్ని ఆక్రమించుకుని చేపడుతున్న నిర్మాణాన్ని వెంటనే ఆపాలని కోరుతూ దేవేందర్ నగర్ కాలనీ వీకర్స్ సెక్షన్ సొసైటి సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు సొసైటీ అధ్యక్షులు దుప్పెల్లి భగవంతులు జిల్లా కలెక్టర్ ను కాలనీవాసులతో కలసి దేవేందర్ నగర్ ఓవెన్ జిమ్ వద్ద చిన్న డబ్బాలో బార్బర్ షాపును పెట్టి అక్కడ ఉన్న స్థలాన్ని తప్పుడు పత్రాలతో ఆక్రమించుకుని పక్కా నిర్మాణాన్ని చేపడుతుండగా గత నవంబర్ నెల 10 తేదీన, మరల మే17వ తేదిన రెవిన్యూ అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశామన్నారు.కొన్ని రోజుల పాటు పనులను ఆపిన రెవిన్యూ అధికారుల కళ్లు గప్పి కబ్జాదారుడు మళ్లీ పనులను చేపడుతున్నారని సొసైటి అధ్యకులు అధికారులకు ఫిర్యాదు చేశారు.ఇదిలా ఉండగా ప్రభుత్వ స్థలాన్ని దక్కించుకునేందుకు కబ్జాదారుడు రెవిన్యూ సిబ్బందికి,దళారులకు పెద్దఎత్తున డబ్బులు పంపిణి చేశారనే ప్రచారం జరుగుతోందన్నారు. కొంతమంది నాయకులు, రెవిన్యూ అధికారుల అండతోనే కబ్జాదారుడు నిర్భయంగా నిర్మాణాన్ని చేపడుతున్నారని తెలుస్తోంది.కాలనీ లేఅవుట్లో ఆ స్థలానికి ఎలాంటి ప్లాట్ నంబరు లేకున్నా బోగస్ పట్టాను సృష్టించి ఆ ఖాళీ స్థలాన్ని కాజేయాలని చేస్తున్న ప్రయత్నాలకు అధికారులు వత్తాసు పలకడం పలు అనుమానాలకు తావిస్తోంది. కాలనీ అవసరాలకు ఉపయోగపడే ఈ ఖాళీ స్థలాన్ని బస్తీవాసులు కొన్ని సంవత్సరాలుగా వివిధ కార్యక్రమాల కోసం వినియోగిస్తున్నారని, ప్రభుత్వ స్థలాన్ని కబ్జాచేసి చేపట్టిన కట్టడాన్ని కూల్చివేసి స్థలాన్ని కాపాడాలని కాలనీవాసులు కలెక్టర్‌కు విన్నవించారు. కార్యక్రమంలో కోశాధికారి దయ్యాల, ఆర్గనైజింగ్ సెక్రటరీ మరాటి మత్స్యగిరి,కాట్టం స్వామి, శంకర్, మహిళలు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నఖిలీ ఆధార్ సృష్టించి ఫేక్ రిజిస్ట్రేషన్

- పోలీసులను ఆశ్రయించిన భూ బాధితులు
- సబ్ రిజిస్ట్రార్‌తో సహా చేసిన 8 మంది రిమాండ్

మనోహరాబాద్, మే 27 (నిఘా న్యూస్): మనోహరాబాద్ మండలం కూచారంలో గ్రామంలోని వెయ్యి గజాల స్థలానికి సంబంధించిన ఫేక్ రిజిస్ట్రేషన్ ఘటనలో గతంలో నలుగురితో సహా, తాజాగా మంగళవారం ఐదుగురిని మొత్తం 9 మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. మనోహరాబాద్ ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ కు చెందిన మల్లవరపు అరుణ్ కుమార్ అనే వ్యక్తి మరో 8 మందితో కలిసి హైదరాబాద్ మోతీనగర్ కు చెందిన సురావజ్జుల సత్యనారాయణ మూర్తి, అతని భార్య స్వాతికి మండలంలోని కూచారం శివారులోని సర్వే నెం. 225, 226లో వెయ్యి గజాల స్థలాన్ని రూ.80 లక్షలకు నకిలీ పత్రాలు సృష్టించి విక్రయించారు. అప్పటికే ఆ భూమి అసలు యజమాని దుర్గ అనే మహిళ పేరిట రిజిస్ట్రేషన్ జరిగింది. అయితే నిందితులు హైదరాబాద్ రాంనగర్ కు చెందిన లక్ష్మీ అనే మహిళలకు డబ్బు ఎర చూపి, లక్ష్మి ఆధార్ కార్డును దుర్గగా మార్ఫింగ్ చేసి సత్యనారాయణ అతని భార్య స్వాతిలకు లక్ష్మి చేత రిజిస్ట్రేషన్ చేశారు. సురావజ్జుల సత్యనారాయణ మూర్తి లింక్ డాక్యుమెంట్ కోసం ఆరా తీయగా, అమ్మిన వ్యక్తులు పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో, తాము కొనుగోలు చేసిన ప్లాట్ దగ్గరకు వెళ్ళగా ఆ స్థలం వేరే వ్యక్తుల పేరుతో బోర్డు ఉండటంతో అసలు విషయం బయట పడింది. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సత్యనారాయణ గత నెలలో పోలీసులకు ఫిర్యాదు చేయగా, విచారణ చేపట్టిన పోలీసులు పిట్ల సాయి కుమార్, వేముల ప్రభాకర్, నంగునూర్ లక్ష్మి, డాక్యుమెంట్ రైటర్ కుమ్మరి బాలకృష్ణ, తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ సనత్ నగర్ రమణలను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

అల్వాల్‌లో ఎంఎంటిఎస్ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలి

సికింద్రాబాద్ డిఆర్ ఎం భర్తేష్ కుమార్ కు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి పత్రం

అల్వాల్, మే 28 (నిఘా న్యూస్): అల్వాల్ లయోలా కాలేజ్ సమీపంలో ఎంఎంటిఎస్ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. మంగళ వారం ఆయన, అల్వాల్ కార్పొరేటర్లు, ఎంఎంటీ ఎస్ రైల్వే స్టేషన్ లయోలా కాలేజ్ అల్వాల్ సాధన కమిటీ సభ్యులతో తరలి వెళ్లి,సికింద్రాబాద్ డిఆర్ ఎం భర్తేష్ కుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ లయోలా కాలేజ్ అల్వాల్ కు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ చర్లపల్లి నుండి లింగంపల్లి వెళ్లే మార్గంలో కిష్టమ్మ ఎన్ క్లేవ్ రోడ్డు , మీనాక్షి ఎస్టేట్, అల్వాల్, సికిం ద్రాబాద్ గుండా రోజు రోజుకు ట్రాఫిక్ రద్దీ పెరిగి పోతుందని తెలిపారు. ఈ ప్రాంత ప్రయాణీకులకు ఉపయోగపడే విధంగా అల్వాల్ లయోలా కాలేజ్ సమీపంలో ఎంఎంటి ఎస్ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ చింతల విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, ఢిల్లీ పరమేశ్, ఎంఎం టీఎస్ రైల్వే స్టేషన్ లయో లా కాలేజ్ అల్వాల్ సాధ న కమిటీ సభ్యులు రిటైర్డ్ రైల్వే ఆఫీసర్ నూర్ అహ్మద్, సంపత్ రెడ్డి, మురళీ కృష్ణ, బేన్ని, అర్జున్, శ్రీని వాస్ తదితరులు పాల్గొన్నారు.

సువర్ణమ్మ కుంటకట్ట... తవ్వకాన్ని అడ్డుకున్న గ్రామస్తులు



తూప్రాన్, మే 27 (నిఘా న్యూస్): తూప్రాన్ మండలంలోని యావపూర్ గ్రామ శివారులో రైల్వే బ్రిడ్జి సమీపంలో ఉన్న ప్రైవేట్ వెంచర్ నిర్వాహకుల ఆక్రమణలో ఉన్న సువర్ణమ్మ కుంట కట్టను మంగళవారం జేసిబి యంత్రాలతో చీల్చి నెలమట్టం చేస్తుండగా తెలుసుకున్న యవాపూర్ గ్రామస్తులు అక్కడికి వచ్చి అడ్డుకున్నారు. పనులను ఆపేయించారు. కుంటకట్ట కబ్జా చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చీల్చిన కట్టను యదావిధిగా తయారుచేసి ఇస్తామని వాగ్దానం ఇవ్వడంతో గ్రామస్తులు అక్కడినుంచి నిష్క్రమించారు.

ఆర్టీవో కార్యాలయాల్లో ఏసీబీ తనిఖీలు

బ్రోకర్లను అదుపులోకి తీసుకొని భారీ ఎత్తున డబ్బు స్వాధీనం

హైదరాబాద్. మే 28 (నిఘా న్యూస్): అవినీతి ఆరోపణల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు మంగళవారం గ్రేటర్ హైదరాబాద్‌లోని పలు ఆర్టీవో కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. గ్రేటర్ పరిధిలోని ఆర్టీవో కార్యాలయాల్లో గత కొంతకాలంగా బ్రోకర్ల దందా మీరిపోయింది. ఆర్టీవో అధికారులు, బ్రోకర్లు కుమ్మక్కై ప్రతి పనికి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. సామాన్యుడు నేరుగా ఆర్టీవో కార్యాలయానికి వెళితే పని జరిగే అవకాశాలులేకుండా పోయాయి. ఈ మేరకు ఫిర్యాదులు అందుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు పాతబస్తీ బండ్లగూడా, నాగోల్, మలక్ పేట్, ఖైరతాబాద్, షేక్ పేట్, ఆర్టీవో కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఏజెంట్లను, బ్రోకర్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోనే పలువురు ఆర్టీవో బ్రోకర్ల నుండి అధికారులు పెద్ద మొత్తంలో డబ్బులను స్వాధీనం చేసుకొని విచారణ జరుపుతున్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com